యస్వీయూ ఇన్‌చార్జ్ ఉపకులపతిగా ఆచార్య అప్పారావు



విశాలాంధ్ర- తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఇంచార్జ్ ఉపకులపతిగా ఆచార్య సిహెచ్. అప్పారావును నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిన్న సాయంత్రం ఉత్తర్వులు జారీచేసింది. కాగా ఆచార్య అప్పారావు 19/7/2024 ఉదయం 10 గంటలకు ఉపకులపతి పదవీబాధ్యతలు స్వీకరించారు. వీరు యస్వీయూలో 1989 నవంబర్లో బయోకెమిస్ట్రీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా చేరారు. 2006 లో ఆచార్యులుగా పదోన్నతి పొందారు. యస్వీయూలో డి.ఓ. ఏ. డైరెక్టర్ గా, శాఖాధిపతిగా , బి. ఓ. యస్. ఛైర్మన్ గా పనిచేశారు. సి.డి.సి. డీన్‌గా, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారు. యస్వీయూలో సీనియర్ ఆచార్యులైన వీరిని ప్రభుత్వం ఇంచార్జ్ ఉపకులపతిగా నియమించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ రిజిస్ట్రార్ డా.చంద్రయ్య, ఆచార్య భూపతినాయుడు, ఆచార్య అమర్నాథ్, ఆచార్య త్యాగరాజు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ , అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది , విద్యార్థి సంఘ నాయకులు ఆనందగౌడ్, హరికృష్ణ యాదవ్ తదితరులు అభినందించారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 20 జులై 2024 8 పేజీలు

చిరుత సంచారం పట్ల
ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
– డీఎఫ్ఓ సతీష్ రెడ్డి

విశాలాంధ్ర – చంద్రగిరి: మండలంలోని కొటాల హౌసింగ్ కాలనీ సమీపంలో అటవీ ప్రాంతంలో చిరుత పులి సంచారం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తిరుపతి డిఎఫ్ఓ సతీష్ రెడ్డి కోరారు. శుక్రవారం కొటాల పరిసర ప్రాం తాలను ఆయన సందర్శించారు. సోషల్ మీడియాలో చిరుత సంచారంపై వైరలైన వీడియోకు స్పందించి వెం టనే అటవీశాఖ అధికారులను కొటాల గ్రామానికి పంపి ప్రజలను అప్రమత్తం చేశానని డీఎఫ్ఓ సతీష్‌రెడ్డి తెలిపారు. గొర్రెలు, మేకలు, పశువుల కాపర్లు పశువులు తీసుకుని మేత కోసం అడవుల్లోకి వెళ్లరాదని ఆయన సూ చిం చారు. రాత్రి వేళల్లో ఒంటరిగా ఎవరు బయటకు రాకూడదని గ్రామస్తులకు హెచ్చరికలు జారీ చేశారు.

2

పెండింగ్ సమస్యల పరిష్కార దిశగా కృషిచేస్తాం

తమ్మిన పట్నం, కొత్త పట్నం భూ సేకరణ పెండింగ్, పరిహార పంపిణీ అంశాలపై గ్రామ సభ

గూడూరు నియోజక వర్గంలో కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర- గూడూరు : తమ్మిన పట్నం, కొత్త పట్నం భూ సేకరణ, పరిహార పంపిణీ తదితర పెండింగ్ అంశాలపై జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ చొరవ తీసుకుని స్వయంగా సందర్శించి గ్రామ సభ నిర్వహించి రైతులతో ముఖాముఖి చర్చించి ప్రభుత్వానికి నివేదించి పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజలు ఓపికగా సహృదయంతో సహకరించాలని కోరారు. శుక్రవారం మధ్యాహ్నం కోట, చిల్లకూరు మండల పరిధిలోని తమ్మిన పట్నం, కొత్త పట్నం తదితర గ్రామాల పరిధిలోని ఏపీఐఐసి క్రిసిటీ ప్రాజెక్టుకు సంబంధించిన చెన్నై బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్ నోడ్ (సీబీఐసి) సంబంధిం చిన భూ సేకరణ, పరిహార అంశాలపై ప్రభుత్వ భూమి, డికేటి పట్టాలు, ఎలాంటి రికార్డు లేకుండా ప్రభుత్వ భూమి లో అనుభవంలో ఉన్న రైతులతో గ్రామ సభ నిర్వహించి ముఖాముఖిగా చర్చించి పరిష్కార దిశగా రైతులకు పలు అంశాలపై వివరిస్తూ ప్రభుత్వానికి నివేదించి తదుపరి చర్యలు చేపడుతామని తిరుపతి జిల్లా కలెక్టర్ తెలిపారు.

2

వైసీపీ నేతలపై దాడి దారుణం

50 రోజుల్లో చంద్రగిరి నియోజకవర్గంలో 34 మంది వైసీపీ నేతలపై దాడి

ప్రతి రోజు అవినీతి ఆరోపణలు వద్దు.. మీ ప్రభుత్వం ద్వారా విచారణ చేయించండి

మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చిన 50రోజుల్లో చంద్రగిరి నియోజకవర్గంలో 34మంది వైఎస్సార్ సీపీ నేతలపై భౌతిక దాడులు చేసి ఆస్తులు ధ్వంసం చేయడం దారుణమని చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆరోపించారు.శుక్రవారం తిరుచానూరులోని ఓ ప్రైవేటు హోటల్లో ఎన్నికల కౌంటింగ్ అనంతరం జరిగిన దాడుల పై చెవిరెడ్డి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. అర్ధరాత్రుల్లో ముసుగులు వేసుకొచ్చి వైఎస్సార్ సీపీ నేతలను ఎక్కడంటే అక్కడ కొట్టడం దారుణమన్నారు.గత ప్రభుత్వంలో అధికారం చేతిలో ఉన్నా పులివర్తి నాని పై ఐదేళ్లలో ఒక్క కేసు కూడా పెట్టలేదని,పులివర్తి నాని తన క్వారీ పైన పెనాల్టీ వేసి మూత వేయించారని చెపుతున్నాడు. అదంతా అబద్ధమని అన్నారు.నాని తన వ్యాపారాల కోసం నాతో పాటు, అప్పటి మైనింగ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ద్వారా పనులు చేయించుకున్నాడు.ఐదేళ్ల జగ నన్న ప్రభుత్వంలో ఒక గంట కూడా పులివర్తి నాని క్వారీ మూయలేదు,అలాగే నానికి సంబంధించిన ట్రాన్స్ పోర్ట్ నుంచి రవాణా చేసే

2

బైక్ పైకి దూసుకెళ్లిన లారీ...

– ఘటనా స్థలంలో ముగ్గురి మృతి – ఒకరికి తీవ్ర గాయాలు
– చిత్తూరు–కర్నూలు జాతీయ రహదారిపై గుండ్లపల్లి వద్ద ఘటన

విశాలాంధ్ర – పాకాల : బైక్ పైకి సిమెంట్ లారీ దూసుకెళ్లడంతో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి పాకాల మండలంలో చోటుచేసుకుంది. ఇన్‌చార్జి సీఐ శ్రీరాముడు తెలిపిన మేరకు ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. పాకాల మండలం దామలచెరువు గ్రామపంచాయతీ పత్తి పాటి వారి పల్లి వద్ద చిత్తూరు–కర్నూలు జాతీయ రహదారిపై గురువారం రాత్రి సుమారు 10 గంటల ప్రాంతంలో ఐరాల మండలం గుండ్లపల్లి శ్రీరామ తీర్థ సేవ కేంద్రం సమీపంలోని ఎస్టీ కాలనీకి చెందిన నారాయణ (35), నాగ మల్లయ్య (16), జయ చంద్ర (37), మనోజ్ లు పల్సర్ బైక్‌పై దామలచెరువు వైపు వస్తుండగా చిత్తూరు వైపు వెళ్తున్న సిమెంట్ లారీ వారి బైక్‌ని ఎదురుగా వేగంగా ఢీకొట్టడంతోపాటు సుమారు 40 మీటర్ల వరకు బైక్‌ను లాక్కెళ్లింది.

2

పెండింగ్ సమస్యల పరిష్కార దిశగా కృషిచేస్తా

(మొదటి పేజీ తరువాయి) గతంలో పలువురు అధికారులు ఈ ప్రాంతాలను సందర్శించి చర్యలు తీసుకోవడం జరిగిందనీ ఇంకా పెండింగ్ అంశాలను తెలుసుకుని వాటి పరిష్కార దిశగా చర్యల కొరకు తాను రావడం జరిగిందనీ తెలిపారు. పట్టా భూమి, డికెటి భూములకు సంబంధించి వెబ్ లాండ్ నందు ఏపీఐఐసి అని నమోదు అయిన వాటికి రైతుల వద్ద ఉన్న ఆధారాల రికార్డుల మేరకు అర్హత ఉన్నవారికి నష్ట పరిహారం కు రికమెండ్ చేయడం జరుగుతుందని, అలాగే ప్రభుత్వ భూమిలో రైతులు ఎన్నో ఏళ్లుగా అనుభవంలో ఉన్న రైతులకు సంబంధించి వారు ఎన్ని సంవత్సరాలుగా అనుభవంలో ఉన్నారో, ఎంత విస్తీర్ణంలో, ఎంత పెట్టుబడి పెట్టారని 10 టీమ్ లు ఏర్పాటు చేసి సర్వే చేయించాలని సదరు ప్రక్రియ మంగళవారం తమ్మిన పట్నం నందు బుధవారం కొత్త పట్నం, సిద్దవటం నందు చేపట్టాలని ఆర్డీఓ గూడూరు వారిని కలెక్టర్ ఆదేశించారు. ఈ క్యాంపు నందు రెవెన్యూ, ఏపీఐఐసి తదితర అధికారులు పాల్గొని పది రోజుల్లో సర్వే పూర్తి చేసి వివరాలు సక్రమంగా నమోదుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. సాగరమాల కింద రోడ్డు వేస్తున్న నడవ వారిపల్లి గ్రామ పరిధిలో సుమారు పది ఎకరాల పైన ప్రభుత్వ భూమిని అనుభవంలో సాగు చేసుకుంటున్న రైతులకు నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని, తమ్మిన పట్నం మెయిన్ వద్ద ప్రదేశం కండలేరు నీటి ప్రవాహం కోతకు గురైందని, ఎస్టీ కాలనీలోకి తరచుగా వరద ప్రవాహం వస్తోందని దానికి సంబంధించి రివిట్మెంట్ వాల్ ఏర్పాటు కొరకు అంచనాలు పూర్తి అయ్యాయని నిధులు రాలేదని రైతులు, గ్రామస్తులు తెలుపగా కలెక్టర్ దానిపై పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పలువురు లేవనెత్తిన ఇంటి స్థలాలు పొసెషన్ పై డైరెక్టర్ పోర్ట్స్ వారితో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. "రైతులు పొలాల్లో వేసుకున్న వేరుసెనగ పంటను కలెక్టర్ పరిశీలించారు. కోట మండలం కొత్త పట్నం నందు గ్రామస్తులు తెలిపిన అంశాలపై మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత పరిశ్రమల స్థాపన తో పాటు ప్రజల సంక్షేమం కూడా ప్రాధాన్యతా ఉందని తెలిపారు. జిందాల్ పవర్ వారితో మాట్లాడి కార్పొరేట్ సామాజిక బాధ్యతగా వారు సదరు గ్రామాల్లో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పన వంటి ఏర్పాటుకు చర్చించాలని, స్థానికులకు కనీస వేతనాలు కల్పించేలా వారితో మాట్లాడటం జరిగిందనీ తెలిపారు. ఏపీఐఐసి అధికారులు ప్రభుత్వ ప్రతినిధులు అని తెలిపారు. వాస్తవ పరిస్థితిని స్వయంగా పరిశీలించాను అని సదరు వాస్తవ పరిస్థితిని ప్రభుత్వానికి నివేదిస్తానని తెలిపారు. గమనించాల్సిన విషయం ఏమంటే 2012 వ సంవత్సరం జీఓ 571 మేరకు పది సంవత్సరాలు, ఆ పైన రైతు సాగులో ఉండి ప్రభుత్వం వారి నుండి భూమిని తీసుకుంటే నష్ట పరిహారం అందించేలా ఉత్తర్వులు ఉన్నాయని, అంతకు మునుపు సంవత్సరాల్లో వాటికి నష్ట పరిహారం చెల్లిం చడం వర్తించదని, సదరు సీబీఐసి కొరకు 2008 కి ముందు తీసుకున్న రైతులు సాగులో ఉన్న ప్రభుత్వ, డికెటి భూములకు సంబంధించిన అంశాన్ని ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ప్రభుత్వం మీద నమ్మకం ఉంచి సహకరించాలని, పెండింగ్ గా ఉన్న ఈ సమస్యను పరిష్కారం కొరకు ప్రభుత్వానికి పూర్తి స్థాయిలో నివేదిక సమర్పించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్థానిక గూడూరు ఎమ్మెల్యే సహకార ంతో ప్రభుత్వ ఆకాంక్షల మేరకు పారిశ్రామిక అభివృద్ధికి, నిరుద్యోగ యువతకు వివిధ పరిశ్రమల్లో ఉపాధి కల్పించేలా జాబ్ మేళా త్వరలో నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారని తెలిపారు. రానున్న పది రోజుల్లో వివిధ పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి జిల్లాలోని స్థానిక యువతకు ఉపాధి కొరకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీఓ గూడూరు కిరణ్ కుమార్ రైతులకు భూసేకరణ, పరిహార పంపిణీ పెండింగ్ అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ ఏపీఐఐసి చంద్రశేఖర్, తిరుపతి స్పెషల్ ఎకనామిక్ జోన్ జోనల్ మేనేజర్ విజయ రత్నం, సంబంధిత తాసిల్దార్లు పాల్గొన్నారు.

వైసీపీ నేతలపై దాడి దారుణం

(మొదటి పేజీ తరువాయి) 12 లారీలు ఒక్క రోజైనా సీజ్ చేశారా ?ఐదేళ్లు నీకు గాడ్ ఫాదర్ లాగా అప్పటి మంత్రి పెద్దిరెడ్డి నిలబడ్డారని తెలిపారు.పులివర్తి నాని చంద్రబాబు దగ్గర నన్ను విలన్ గా చూపించి పదవులు పొందాలని చూస్తున్నారని తెలిపారు.చంద్రబాబు పాలనలో నంది అవార్డులు ఇస్తే పులివర్తి నాని నటనకు మొదటగా ఇవ్వాలని వ్యంగ్యంగా అన్నారు.ప్రజల్లో సానుభూతి కోసం నాని ఆడిన నాటకాలు కారణంగా ఎస్పీలు, డిఎస్పీలు, సిఐలు అందరూ అకారణంగా సస్పెండ్ అయ్యారు.ఒక వ్యక్తి నాటకంతో అంత మంది పోలీసు అధికారులు సస్పెండ్ అయితే పోలీసు అధికారుల సంఘం ఏం చేస్తోందని నిలదీశారు.నాని నాటకాలు ఆడుతుంటే మీ పోలీసులకు అన్యాయం జరుగుతుంటే పోలీసు అధికారుల సంఘం ప్రశ్నించ లేరా..? సస్పెండ్ అయిన అధికారులు జీతాలు లేక రోడ్డు పైకి వచ్చారు,అయినా వారి గురించి మాట్లాడరా ? గత ఎన్నికల సమయంలో చెవిరెడ్డి కొడుకు చేతిలో ఓడిపోతే నా శవం చూస్తారని, ఇంటింటికీ వెళ్లి పులివర్తి నాని ఎమోషనల్ బ్లాక్ మెయిలింగ్ చేశారని ఆరోపించారు.ప్రతి రోజూ అవినీతి ఆరోపణలు వద్దు.. మీ ప్రభుత్వం ద్వారా విచారణ చేయించండని కోరారు.టీడీపీ కార్యకర్తల్లారా.. నాని మాటలు నమ్మి పల్లెలో రాజకీయ గొడవలకు దిగితే ఎవ్వరినీ వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు.గత ప్రభుత్వంలో మిమ్మల్ని ఎంతో మంచిగా చూసుకున్నా.. ఇప్పుడు మీరు నాని మాటలు నమ్మి గొడవలు చేస్తే వడ్డీతో సహా చెల్లించే రోజు ఒకటి వస్తుందని... నాకు ప్రతిపక్షం కొత్తకాదు.. పోలీసు కేసులు, జైల్లు నేను చూడనివి కావు.. నేను దేనికైనా సిద్ధం.. విద్యార్థి దశ నుంచే పోరాటం చేసే ఇంత వరకు వచ్చిన వ్యక్తిని చెప్పారు.తనతో పాటు తమ పార్టీ నాయకులు, కార్యకర్తల ఓపికను బలహీనత అనుకోవద్దని,ఎంత మందిని కొడతారో కొట్టండి.. వడ్డీతో సహా చెల్లిస్తాను.. ఇప్పుడు ఎవ్వరినైతే కొడతారో వారి చేతనే మిమ్మల్నీ కొట్టిస్తానని అన్నారు.మంచితనాన్ని చేతగానితనం అనుకుంటున్న మీకు హెచ్చరిస్తున్నా.. చర్యకు ప్రతి చర్య మాత్రం తప్పకుండా ఉంటుందని,ఇలా దాడులు చేస్తుంటే భగవంతుడు, కుటుంబ సభ్యులు కూడా మిమ్మల్ని క్షమించరు...చంద్రగిరికి వచ్చే ఏ అధికారైనా చట్ట బద్ధంగా న్యాయం పాటించక పోతే ఇక్కడ నుంచి తిరిగి బదిలీపై వెళ్లే లోపు కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోందని,ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నా..న్యాయం, ధర్మం కోసం పనిచేయండి.. అధర్మానికి కొమ్ముకాయవద్దని కోరారు.ఎవరి మెప్పు కోసమో అధర్మంగా పని చేయడానికి చంద్రగిరికి వచ్చే అధికారులను మాత్రం వదిలిపెట్టనని హెచ్చరించారు.కొత్తగా అధికారంలోకి వచ్చారు.. వారికి అవకాశం ఇద్దామనుకున్నా.. బయటకు వెళ్లి వ్యాపారం చేసుకుందామనుకున్నా.. కానీ నన్ను నమ్మిన పార్టీ క్యాడర్ ను ప్రతి రోజు కొడుతుంటే ఎలా వెళ్లగలను.అందుకే ఇకపై పూర్తి సమయం క్యాడర్ తోనే ఉండాలని నిర్ణయించుకున్నా.. ప్రతిపక్షంలో నా పోరాటం ఎలా ఉంటుందో తెలిసేలా చేస్తాను.ఒక్క వైసీపీ కార్యకర్తను కొట్టినా ఇకపై సహించేది లేదు.. ప్రజలు అవకాశం ఇచ్చారు.. చక్కగా పరిపాలించి మంచి పేరు తెచ్చుకోండి.పరిస్థితి లాగే కొనసాగితే.. చంద్రగిరి నుంచే మొదటగా పోరాటం మొదలుపెట్టేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. ఆ పరిస్థితి తెచ్చుకోవద్దని హెచ్చరించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి) కొటాల అటవీ ప్రాంతంలో అటవీ శాఖ, పోలీస్ శాఖ సంయుక్తంగా ప్రత్యేకమైన పదిమందితో కూడిన టీం ను ఏర్పాటు చేసి రాత్రింబవళ్లు గస్తీలు తిరిగేటట్లు ఏర్పాటు చేశామన్నారు. చిరుతపులి సంచారాన్ని గుర్తించేందుకు డ్రోన్ కెమెరాలతో వీడియోలు చిత్రీకరిస్తున్నామని, అలాగే అటవీ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు ఎవరూ భయభ్రాంతులకు గురికావాల్సిన అవసరం లేదని, అటవీ శాఖ సిబ్బంది మీకు అందుబాటులో ఉంటారని ప్రజలకు ఆయన భరోసా ఇచ్చారు. వీలైనంత త్వరగా చిరుత సంచారాన్ని గుర్తించి బోన్లు ఏర్పాటు చేసి చిరుతను బంధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.ఆర్.ఓ.మాధవి, డి.ఆర్.ఓ. వేణు ఎఫ్.ఎస్.ఓ.చైతన్య, ఎఫ్.బి.ఓ. అనిత,రజిని,యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

బైక్ పైకి దూసుకెళ్లిన లారీ...

(మొదటి పేజీ తరువాయి) దీంతో నారాయణ, నాగ మల్లయ్య, జయచంద్ర అక్కడికక్కడే మృతిచెందగా మనోజ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పాకాల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మనోజ్‌ని వైద్యం నిమిత్తం హుటాహుటిన చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై ఇన్‌చార్జి సిఐ శ్రీరాముడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నికలంటే ఉలికిపాటు ఎందుకు బోసన్నా...

ప్రభుత్వం నిర్ణయం మేరకు ఎన్నికలకు మేం సిద్ధం

బాలాజీ కో-ఆపరేటివ్ సూపర్ బజార్ ఎన్నికల అంశంపై టీడీపీ నాయకుల ప్రెస్ మీట్

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు బాలాజీ కో ఆపరేటివ్ సూపర్ బజార్ ఎన్నికలు అంతే ఉలికిపాటు ఎందుకు బోసన్నా అంటూ పలమనేరు టిడిపి నాయకులు ప్రశ్నించారు. రెండు రోజులుగా సూపర్ బజార్ ఎన్నికల అంశమై పలువురికి వాయిస్ మెసేజ్ వస్తున్న విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన వారు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గిరిబాబు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్య క్షులు నాగరాజు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాజాపీర్, మాజీ కౌన్సిలర్ మదన్మోహన్ గౌడ్‌లు ప్రశంగి ంచారు. 2011లో సూపర్ బజార్ ఎన్నికలు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి. ఇప్పటిదాకా ఎన్నికలు జరగలేదు.అప్పట్లో తెలుగుదేశం తరపున ఆర్ వి ఎస్ బోస్ గెలిచారు. ఈ ఎన్నికలకు ఐదు సంవత్సరాల కాల పరిమితి ఉంటుందిఆ లెక్కన 2016 లో ఎన్నికలు జరగాలి అయితే ఇప్పటిదాకా ఎందుకు జరగలేదు అని ప్రశ్నించారు.2022 వరకు ఎన్నికల పేరు ఎత్తకుండా, వైసిపి వాళ్ళతో కుమ్మక్కై, ఎన్నికలు జరగకుండా చేసింది ఎవరు? చిత్తశుద్ధి ఉంటే 2016 లో ఎన్నికలు జరిపేవాడివి. కానీ 2016 నుండి ప్రతి ఆరు నెలలకు ఇప్పటిదాకా 15 సార్లు నీ పదవిని పొడిగించుకొన్న మాట వాస్తవం కాదా? అని నిలదీశారు ప్రజల కోసమే అయితే ఇన్ని రోజులు ఎన్నికలు ఎందుకు నిర్వహించలేదు. ప్రజాభిప్రాయం అంటే మీకు పట్టదా? లేక ప్రజాస్వామ్య విలువలు మీరు పాటించరా అని ఎద్దేవా చేశారు.తెలుగుదేశం పార్టీ మద్దతుతో గెలిచిన నీవు వైసీపీతో కలిసి ఎన్నికలు జరగకుండా ఆపింది నిజం కాదో చెప్పాలన్నారు.ప్రభుత్వ పర్సన్ ఇంచార్జ్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగితే నీ బండారం బయటపడుతుందని భయపడుతున్నావా లేక నీకు వచ్చే కమీషన్లు రాకుండా పోతాయనా అని ప్రశ్నించారు .కనీసం డైరెక్టర్లకు కూడా సూపర్ బజార్ అంటే ఏమో తెలియకుండా చేశావు.డి సి సి బి, డి సి ఎం ఎస్ ల ద్వారా ఈ 5 సం.ల కాలములో ఎంత అవినీతి జరిగిందో నీకు తెలిదా? ఏ పిఎసిఎస్ ని అడిగిన తెలుస్తుందన్నారు. ఈ నియోజకవర్గంలో ఉన్నటువంటి ఆస్తులు ఇప్పుడు ఎవరి అధీనంలో ఉన్నాయో ప్రజలందరికి తెలుసు, ఎవరికి అప్పనంగా అప్పగించారో తెలియనిది కాదు. వీటన్నింటి పై విచారణ జరపాల్సిన అవసరం ఉందన్నారు.ఈ 15 ఏళ్ళలో లేని బాధ ఇప్పుడే ఎందుకు వచ్చింది. ఎన్నికలంటే ఉలికిపాటు ఎందుకు అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్రహ్మణ్యం గౌడ్, శ్రీధర్, బి.ఆర్.సి కుమార్,అమర్నాథ్ రెడ్డి, శ్రీనివాసులు,సుధాకర్,నదీమ్, జిలనీ, బాలాజీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణకు ఘన స్వాగతం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణకు ఘన స్వాగతం పలికారు. శుక్రవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయమునకు ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ స్వామి వారి దర్శనార్థం విచ్చేశారు. వీరికి పుష్పగుచ్ఛంతో మర్యాదపూర్వకంగా హౌసింగ్ డిపార్ట్మెంట్ విశ్రాంత ప్రాజెక్ట్ డైరెక్టర్, శ్రీకాళహస్తి నియోజకవర్గం రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు సిద్ధులు ప్రసాద్ కలిసి, శుభాకాంక్షలు తెలిపి, స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పాపిశెట్టి వెంకటప్రసాద్ కొట్టె అనిల్, తీగల హరి, కుప్పల వెంకటేష్, సున్న సుధాకర్, అనూష, సిద్ధులు గారి మురళి, పసల రవి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

విశాలాంధ్ర -బాలాయపల్లి : స్థానిక వెలుగు కార్యాల యం సమావేశ భవనంలో శనివారం జరుగునున్న మం డల సాధారణ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే కురు గొండ్ల రామకృష్ణ పాల్గొంటారని టీడీపీ మండలపార్టీ అధ్యక్షులు రాయి మస్తాన్ నాయుడు తెలిపారు.

శ్రీ కపిలేశ్వరాలయంలో వేడుకగా పవిత్ర సమర్పణ

విశాలాంధ్ర-తిరుపతి : తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాల్లో రెండో రోజైన శుక్రవారం వేడుకగా గ్రంథి పవిత్ర సమర్పణ జరిగింది.ఇందులో భాగంగా ఉదయం 8 నుండి 11 గంటల వరకు యాగశాల పూజ, హోమం, లఘు పూర్ణాహుతి, గ్రంథి పవిత్ర సమర్పణ చేపట్టారు. సాయంత్రం 6 నుండి రాత్రి 8.30 గంటల వరకు యాగశాలపూజ, హోమం, పట్టు పవిత్ర ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈఓ సుబ్బరాజు, సూపరింటెండెంట్ కృష్ణ వర్మ, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

జులై 21న శ్రీ గోవిందరాజ స్వామి వారి ఆలయంలో పౌర్ణమి గరుడసేవ

విశాలాంధ్ర-తిరుపతి : గురు పౌర్ణమి సందర్భంగా తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి వారి ఆలయంలో జులై 21న ఆదివారం గరుడసేవ జరుగనుంది. ప్రతినెలా పౌర్ణమి పర్వదినాన టీటీడీ గరుడ సేవ నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన స్వామివారు గరుడునిపై మాడ వీధులలో విహరించి భక్తులకు దర్శనమిస్తారు.

మందుల దుకాణదారులు ప్రభుత్వ విధివిధానాలు పాటించాలి

-డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: మందుల దుకాణాల నిర్వాహకులు ప్రభుత్వ విధి విధానాలు తప్పకుండా పాటించాలని శ్రీకాళహస్తి రెవిన్యూ డివిజను డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంతి ఆదేశించారు. శ్రీకాళహస్తి పట్టణం కొత్తపేట శ్రీరామ కళ్యాణ మండపంలో శుక్రవారం కెమిస్ట్, డ్రగ్గిస్ట్, మందుల దుకాణాల నిర్వాహకులకు అవగా హన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రశాంతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతి మందుల దుకాణం వారు రాష్ట్ర ప్రభుత్వ విధివిధానాలకు అనుగుణంగా షాపులు నడపా లన్నారు. అలాగే డ్రగ్ లైసెన్స్, ఫార్మసీస్ట్ సర్టిఫికెట్ షాప్ నందు బహిరంగ ప్రదర్శన చేయాలన్నారు. బిల్ బుక్ , షెడ్యూల్-హెచ్ రిజిస్టర్ ప్రతి ఒక్కరూ తప్పక వాడాలన్నారు. గడువు ముగిసిన మందులు వేయుటకు ప్రత్యేక బాక్స్ ఉంచాలన్నారు. నార్కోటిక్ డ్రగ్స్ కచ్చితంగా డాక్టర్ యొక్క ప్రిస్క్రిప్షన్ లేకుండా ప్రజలకు ఇవ్వకూడ దన్నారు. అదేవిధంగా కొన్ని సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కెమిస్ట్ అసోసియేషన్ సెక్రెటరీ రాము, శ్రీకాళహస్తి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రెసిడె ంట్ మధుసూదన్ రావు, గౌరవ అధ్యక్షులు అమరజనార్ధన్,నంద,కమిటీసభ్యులు,మెడికల్‌షాప్‌యాజమానులు,కెమిస్ట్రీలు పాల్గొన్నారు.

అడిగోపుల వెంకటరత్నం మరణం అభ్యుదయ సాహిత్యానికి తీరనిలోటు

విశాలాంధ్ర- తిరుపతి : సాహితి స్రవంతిమరియు వేమన విజ్ఞానకేంద్రం తిరుపతి. అర్ధ శతాబ్దంగా అభ్యుదయ రచనలకు నిలువెత్తు సంతకం అడిగోపులవెంకటరత్నం. ఈరోజు ఉదయం తిరుపతిలోని వారి స్వగృహంలో కన్నుమూశారు. అడిగోపుల మృతికి సాహితి స్రవంతి మరియు వేమన విజ్ఞాన కేంద్రం కార్యవర్గం తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపింది. 24 కవితా సంపుటాలు రచించారు.సమకాలీన సమస్యలకు కష్టజీవుల కలం అయ్యాడు అడిగోపుల. సాహితి స్రవంతి ఓ.వెంకటరమణ, సాయిలక్ష్మీ, వేమస విజ్ఞాన కేంద్రం టెంకాయల దామోదరం, మల్లారపునాగార్జున, నడ్డి నారాయణ, గురునాధం అడిగో పుల వెంకట రత్నం ఇంటికి వెళ్లి అడిగోపుల కుటుంబ సభ్యులను కలిసి తమ ప్రఘాడ సంతాపాన్ని.వారి కుటుంబసభ్యులకు తమ సానుభూతిని తెలిపారు.

వైసీపీ దాడులలో గాయపడిన టిడిపి నేతలకు పరామర్శ

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని కొత్త ఇండ్లలో చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప ఇంటిదగ్గర జరిగిన ఘటనలో వైసిపి దాడులలో గాయపడిన టిడిపి కార్యకర్తలు తిరుపతి సిమ్స్ హాస్పిటల్ లో చికిస్థాపందుతుంటే వారిని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పరమర్శించడం జరిగింది ఈ సందర్భంగా చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పక్క ప్రణాళికతో పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి తన గుండాలతో వచ్చి టిడిపి నాయకులు కార్యకర్తలుపై దాడులు చేయడం జరిగిందన్నారు ఈ దాడులలో టిడిపి నేతలు దాదాపు పదిమంది వైద్యశాలలో చికిత్స పొందుతున్నారన్నారు నాయకులు కార్యకర్తలకు ఎలాంటి భయం వల్ల అవసరం లేదని నేను అండగా ఉంటాను అన్నారు ఇలాంటి బుడ్డ బెదిరింపులకు కార్యకర్తలు భయపడనవసరం లేదన్నారు మన పార్టీ అధికారంలో ఉన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించుకొని మన ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలన్నారు వైసీపీ నేతలు దాడులకు పాల్పడిన మౌనంతో ఉండాలిగానీ ప్రతి దాడులకు దిగరాదన్నారు.

పుంగనూరు ఘటనపై ఇరు పార్టీల నేతలపై కేసుల నమోదు

విశాలాంధ్ర - పుంగనూరు: పుంగనూరులో నిన్నటి రోజున ఇరు పార్టీల మధ్య జరిగిన ఘటనలో ఇరు పార్టీల నేతల ఫిర్యాదు మేరకు అర్బన్ సీఐ జయ కుమార్ నాయక్ కేసులు నమోదు చేయడం జరిగింది అందులో భాగంగా టిడిపి నేత సయ్యద్ సుహేల్ భాష ఫిర్యాదు మేరకు 33 మంది వైసీపీ నేతలపై 307 కింద కేసు నమోదు కావడం జరిగింది ఇందులో ప్రథమ ముద్దాయిగా రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి రెండవ ముద్దాయిగా చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప పేరు నమోదు కావడం జరిగింది అదేవిధంగా టిడిపి నేత కె ఆర్ ప్రసాద్ ఫిర్యాదు మేరకు 34 మంది వైసిపి నేతలపై కేసు నమోదు కావడం జరిగింది అదేవిధంగా వైసీపీ మాజీ ఎంపీ రెడ్డప్ప ఫిర్యాదు మేరకు టిడిపి నేతలు 9 మందిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు కావడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ జై కుమార్ నాయక్ మాట్లాడుతూ నిన్నటి రోజున జరిగిన సంఘటనలో వాస్తవాలను దృష్టిలో ఉంచుకొని మీడియా లో వచ్చిన క్లిప్పింగ్ చూసి వాటిలో దాడులకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు పార్టీలు కచ్చితంగా పనిచేసిన బాధ్యత పోలీసులు కున్నందున ఇరు పార్టీ నేతలపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు ఇదేవిధంగా రానున్న రోజుల్లో ఘర్షణలకు దిగితే అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వారిని జైలు పాలు చేయడం జరుగుతుందన్నారు.

ఆటో కార్మికులకు అండ - ఏఐటీయూసీ జెండా

జీవో నెంబర్ 21ని రద్దుచేయాలి - ఏఐటియుసి ఆటో స్టాండ్ ప్రారంభం

విశాలాంధ్ర- తిరుపతి : ఏఐటియుసి సత్యవేడు నియోజకవర్గం వరద య్యపాలెం మండలం కడ లూరు క్రాస్‌లో ఏఐటియుసి అంబేద్కర్ ఆటో స్టాండ్‌ను ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధా కృష్ణ జెండాను ఆవిష్కరించి స్టాండ్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ సత్య వేడు నియోజ కవర్గం ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు చిన్ని రాజ్ ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్ .శివ లు మాట్లా డుతూ వరద య్యపాలెం కడ లూరు క్రాస్ సత్యవేడు చిన్న పాండూ రు ప్రాంతాలలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆటో స్టాండ్లు ఉన్నాయని ఆటో కార్మికులందరికీ ఐక్యపరిచి ఆటో కార్మికుల హక్కుల కోసం ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు వ్యతిరేకంగా జీవో నెంబర్ 21ని రద్దు చేయాలని అందుకోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలకు రూపకల్పన జరుగుతోందని అందులో ఆటో కార్మికులం దరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపుని చ్చారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో నడిచే ఆటో కార్మికులు క్రమశిక్షణ నిజాయితీ నమ్మకానికి మారుపేరని ఆటో కార్మికులను ఐక్యపరచడంలో ఏఐటీయూసీ ముందుంటుందని ఆటో కార్మికులకు రక్షణగా జూలై 1వ తేదీ నుండి క్రిమినల్ చట్టాలలో మార్పులు తీసుకు రావడం ద్వారా ఫెనల్టీలు విపరీతంగా పెంచారని జైలు శిక్షలు జీవిత కాలం చేశారని ఈ చట్టాలను తీసుకురావడం కేంద్రప్రభుత్వ ఉద్దేశం ఏమిటంటే ట్రాన్స్ పోర్ట్ రంగంలో బలిసిన పెట్టుబడిదారులకు లాభం చేకూర్చేందుకు కోసం ఈ చట్టాలలో మార్పులు తీసుకురావడం జరిగిందని దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు రానున్న కాలంలో చేపడ తామని అందులో ట్రాన్స్పోర్ట్ రంగ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. నూతన క్రిమినల్ చర్చలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున రానున్న కాలంలో పోరా టాలకు రూపకల్పన జరుగుతుందని అందులో ఆటో కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి సత్యవేడు ఏఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు అన్నాదొరై చంద్రబాబు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వైయస్ మనీ. సుభాష్ చంద్ర నాగార్జున విజయన్ స్థానిక ఆటో యూని యన్ నాయకులు జయరా మయ్య మురళి ముని రాజు వెంకటరమణ వీరాస్వామి ఢిల్లీ బాబు మధు రంజిత్‌కుమార్,అశోక్,వెంకటేష్,శివ,చంద్ర,మురళి, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులందరూ విధిగా హెల్మెట్ ధరించండి

విశాలాంధ్ర - కార్వేటినగరం : ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విభాగము ఆధ్వర్యంలో గురువారము కార్వేటి నగర పట్టణంలో పట్టణ పోలీసు విభాగము వారి సహకారంతో శిరస్త్రాణం గురించి అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనదారుడు శిరస్త్రాణం విధిగా ధరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో 90 శాతం ద్విచక్ర వాహన ప్రమాదాలు అని, శిరస్రాణం లేకుండా ప్రయాణం చేస్తే శిక్షార్హులని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి , అధ్యాపకులు ఎస్ కార్తీక్, విశ్వనాథరెడ్డి, జోగి ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు రాంబట్లపల్లెలో గురుపౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం రాంబట్లపల్లెలో వెలసిన షిరిడి సాయి మందిరంలో ఈ నెల 21వ తేదీ ఆదివారం గురుసౌర్ణమి వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త కలవగుంట మహదేవరెడ్డి, కన్నమ్మ దంపతులు తెలియచేశారు. ఈ మేరకు వారు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గురుపౌర్ణమి సందర్భంగా షిరిడి సాయి మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, మిమిక్రీ, ఇంద్రజాల ప్రదర్శన, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. సాయంత్రం 6గంటలకు బాబా చిత్రపటం ఊరేగింపు ఉంటుదన్నారు. అనంతరం వాసుదేవ నాటక కళామండలి ఆధ్వర్యంలో శ్రీరామాంజనేయ యుద్ధం అనే పౌరాణిక నాటకం ఉంటుందని వారు పేర్కొన్నారు. భక్తులు విచ్చేసి ఈ వేడుకలు జయప్రదం చేయాలని మహదేవరెడ్డి, కన్నమ్మ దంపతులు కోరారు.

ఎమ్మెల్యే నాని చొరవతో టౌన్ బస్సులు పునరుద్ధరణ

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో చంద్రగిరి టౌన్ బస్సు సర్వీసులు ప్రారంభించబడ్డాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో టౌన్ బస్సులు లేక విద్యార్థులు ఉద్యోగస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన నెల రోజులకే పులివర్తి నాని తనదైన శైలిలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. నాగలమ్మ మలుపు నుండి శ్రీవారి మెట్టు వరకు గల గుంతల రోడ్డుకు మోక్షం కల్పించి నూతన రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఎన్నో ఏళ్లుగా అపరిస్కృతంగా ఉన్న చంద్రగిరి స్మశాన వాటికపై ప్రత్యేక దృష్టి సారించి గోవిందదామం నిర్మాణ పనులు చేపట్టారు. చంద్రగిరి బస్టాండ్ కు టౌన్ బస్సు రావడానికి వీలుకాని విధంగా ఆ ప్రాంతం ఉండటంతో సదరు ప్రాంతాన్ని జెసిబితో సదరం చేసి బస్సు చోదకుల (డ్రైవర్ల) ఇబ్బందులను గుర్తించి ఆ ప్రాంతంలోని ఎత్తు పల్లాలు సరిచేసి ముళ్ళపదలను తొలగిస్తున్నారు. టౌన్ బస్సుల పునరుద్ధరణతో విద్యార్థులు ఉద్యోగస్తులు స్థానిక ప్రజలు పులివర్తి నానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

చిరుద్యోగులపై రాజకీయ వేధింపులు మానుకోవాలి: సీఐటీయూ

విశాలాంధ్ర - తిరుపతి : చిరుద్యోగులపై రాజకీయ వేదింపులు మానుకోవాలని అధికార పార్టీ నాయకులకు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి హెచ్చరించారు. తిరుపతిలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోని ప్రాంతాల్లో అంగన్వాడి, ఆశ, సంఘమిత్ర, మధ్యాహ్న భోజనం, ఫీల్డ్ అసిస్టెంట్, వంటి స్కీం వర్కర్లపై తెలుగుదేశం పార్టీ నాయకులు సాగిస్తున్న రాజకీయ పరిధిలో మానుకోవాలని సూచిం చారు. రాష్ట్రంలో రాజకీయ వేదింపులు ఉండవని ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు పదేపదే ప్రకటనలు చేస్తున్న, ఆచరణలో భిన్నమైన పరిస్థితులు క్షేత్రసాయిలో నెలకొని ఉండడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. శ్రీకాళహస్తి మండలం ఎంపీడ గ్రామంలో ఈశ్వర్ రెడ్డి అనే టిడిపి నాయకుడు అదే గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, అంగన్వాడి సెంటర్లో రికార్డులు ఎత్తుకుపోవడం, లబ్ధిదారులు బెదిరించి తెల్ల కాగితాలపై సంతకాలు తీసుకోవడం, ఉద్యోగానికి రాజీనామా చేయమని దాడి చేయడం వంటి ఘటనలు జరిగాయి అన్నారు. వీటిపై జిల్లా పోలీసులకు సిడిపిఓ కు ఫిర్యాదు చేస్తే నిందితులను సమర్ధిస్తూ బాధితురాలు పైనే కేసు నమోదు చేయ డం వేధింపులు ఎంతో పరాకాష్టక చేరుకుందో అర్థమవుతుం దన్నారు. వెంటనే ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని ఇలాంటి వాటిని అరికట్టాలని, జిల్లా కలెక్టర్ ఎస్పీ బాధితులకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు బాలసుబ్రమణ్యం, ఆర్ లక్ష్మి, జై చంద్ర పాల్గొన్నారు.

డీవిసత్రంలో ఆగిన ఎక్స్‌ప్రెస్ రైలు

విశాలాంధ్ర - దొరవారిసత్రం : దొరవారిసత్రం రైల్వే స్టేషన్ సమీపంలో శుక్రవారం తమిళనాడు సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలు మర్మమతులకు గరై ఆగింది.మదురై టూ హజరత్ నిజముద్దిన్‌కు వెళ్లె రైలు ఏసి బోగులో బ్రేక్ డౌన్ కావడంతో సుమారు 30 నిమిషాలు పాటు డీవిసత్రంలో సమీపంలో పట్టాలపై రైలు ఆగిపొయింది.దీంతో రైలు ఉన్న ప్రయాణీకులు కొంచెపు అవస్థలు పడ్డారు.దీంతో స్థానిక రైల్వే అధికారులు,ఇంజనీర్లు రైలు ఆగి ఉన్న ప్రదేశానికి వచ్చి మర్మమతులు చేసి రైలును పునారవృతం చేశారు.

ప్రజా సంప్రదింపులతోనే శాశ్వత నిబంధనలు: ఆర్‌డీవో

8 మండలాల ప్రజలతో ప్రత్యేక సమావేశం

విశాలాంధ్ర - దొరవారిసత్రం : దొరవారిసత్రం మండల పరిషత్ కార్యలయంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ కోస్టల్ జోన్ మేనేజమెంట్ అధారిటీ వారి అద్వీరంలో తిరుపతి జిల్లా తీరప్రాం తంలోని గ్రామాల వారికి ప్రత్యేక సమావేశాని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆర్‌డీవో చంద్రముని రైతులతో మాట్లాడుతూ పర్యావరణం,అటవీ శాఖలో ఉన్న నిభంధనాలను ప్రజలకు తెలియజేశారు.ప్రభుత్వం నిభంద నాలు ప్రకారం పర్యావణ కాలుష్యం తదితర నిభం దనాలను మార్పు వల్ల తీర ప్రాంత ప్రజలు నష్టపోతున్నారని ప్రజలు అందోళన చేశారు. సముద్రంలో వేటకు వెళ్లడానికి ఎక్కువ దూరం వెళ్లె అవకాశం ఇవ్వాలని ప్రజలు అధికారు లను కోరారు.దొరవారిసత్రం,తడ,సూళ్లురుపేట, వాకాడు,కోట,చిట్టమూరు, చిల్లకూరు మండల పరిధిలోని తీరప్రాంత వాసులు వారి ప్రజా అభిప్రాయ సేకరణ చేశారు. వీరితోపాటు పర్య వరణ శాఖ ఇంజీనీర్లు,ఆశోక్ కుమార్,పివిఎల్ శ్రాస్తి ,సహయ ఇంజనీర్ మధన్ మోహన్,తదితరులు ఉన్నారు.

రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- గూడూరు డివిజన్ రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్

విశాలాంధ్ర - గూడూరు : రైతులు కౌలు రైతులు వ్యవసాయ కార్మికుల సమస్యలను ప్రభు త్వం వెంటనే పరిష్కరించాలని గూడూరు డివిజన్ రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్ పేర్కొన్నారు. శు క్రవారం గూడూరు పట్టణంలోని అశోక్ నగర్ లో 7 వార్డు సచివాలయం 32 వార్డు సచివాలయం , నెల్లటూరు చెన్నూరు గ్రామ సచివాలయాల్లోని సిబ్బందికి సిపిఎం పార్టీ నాయకులతో కలిసి వినతి పత్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో చంద్రబాబు హామీ ఇచ్చిన రూ.20 వేలు రైతులకు పెట్టుబడిసాయం జమ చేయాలని కోరారు. విద్యుత్ మీటర్లకుసంబంధించిన జి.ఓ. నెం.22 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత విద్యుత్ ఇవ్వాలని కోరారు. కౌలు రైతులకు గుర్తింపుకార్డులకు భూయజమాని సంతకంతో నిమిత్తంలేకుండా గుర్తింపు కార్డులివ్వాలన్నారు. ఉపాధి పని 200 రోజులకు పెంచాల న్నారు.అదేవిధంగా కూలీ రోజుకు రూ. 600లుపెంచాలని పెండింగ్ లో ఉన్న ఉపాధి బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సి. ఐ. టి. యు పట్టణ కార్యదర్శి సురేష్ ఆటో యూనియన్ నాయకులు బి.వి.రమణయ్య , బిల్డింగ్ వర్కర్స్ నాయకులు పుట్ట శంకరయ్య బి.చంద్రయ్య అడపాల ప్రసాద్ , గుర్రం రమణయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు వితరణ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని పూల తోట ప్రాంతంలో రెడ్ సంస్థ ఆధ్వ ర్యంలో ఇద్దరు దివ్యాంగులకు ట్రై సైకిల్ ను పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి దాత గా స్వర్గీయ వాశిలి అంకేశ్వర రావు వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు వ్యవహరిం చారు. ఈ సందర్భంగా రెడ్ సంస్థ సభ్యులు మాట్లాడుతూ దివ్యాంగులకు చేయూతను అందించడం అభినందనీయ మన్నారు.ఈ కార్యక్రమం లో కుటుంబ సభ్యులు వాసిలి ప్రవీణ్, 16వ వార్డ్ మాజీ కౌన్సిలర్ వాసిలి పావని, వాసిలి గిరిజమ్మ, ప్రసూనామ్మ, సుకన్య, రెడ్ సంస్థ సభ్యులు జానా సుధీర్, మెదూరు శ్రీనివాస ఆచారి, అస్లాం, తదితరులు పాల్గొన్నారు.

మామిడి దినోత్సవాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - పలమనేరు : జూలై 22 న ప్రపంచ మామిడి దినోత్సవం సందర్భంగా చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలోని మ్యాంగో మార్కెట్ ఆవరణలో ఉదయం 10 గంటలకు ప్రపంచ మామిడి దినోత్సవాన్ని ఏ ఐ కె ఎం ఎస్ రైతుసంఘం ఆద్వర్యంలో జరుగు ప్రపంచ మామిడి దినోత్సవానికి ముఖ్య అతిథులుగా రైతుసంఘం రాష్ట్ర అద్యక్షులు ప్రభాకర్ రెడ్డి మరియు రైతుసంఘం ఉమ్మడి జిల్లాల రైతు నాయకులు రామిశెట్టి వెంకయ్య , జిల్లాలోని హార్టికల్చర్ ఆఫీసరు మధుసూదన్ రెడ్డి తోపాటు తదితర రైతు నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొనుచున్నారు .కావున ఈ నెల 22 న జరిగే ప్రపంచ మామిడి దినోత్సవానికి జిల్లాలోని రైతులతోపాటు మరియు మామిడి రైతులందరూ బారీ సంఖ్యలో పాల్గొని మామిడి దినోత్సవాన్ని జయప్రదం చేయాలని జిల్లా రైతు నాయకుడు ఉమాపతి నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

ఉద్యోగులపై రాజకీయ వేధింపులు తగవు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఉద్యోగులపై రాజకీయ వేధింపులు తగవని పలువురు అభిప్రాయపడ్డారు. శ్రీకాళహస్తి పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో శుక్రవారం కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ... హక్కుల సాధన కోసం గత వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్కీం వర్కర్లుగా పని చేస్తున్న అంగనవాడీలు, ఆశాలు, సంఘమిత్రలు, క్షేత్ర సహాయకులు, మధ్యాహ్న భోజన కార్మికులు, స్కూల్ ఆయాలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నప్పుడు అప్పటి ప్రతిపక్ష పార్టీలు అండగా నిలిచాయన్నారు. ఆ క్రమంలో తాము అధికారంలోకి వస్తే మీపై రాజకీయ వేధింపులు ఉండవని... హక్కులన్నిటినీ తీరుస్తామంటూ ఇచ్చిన హామీలను గుర్తు చేశారు. తీరా అధికారంలోకి వచ్చాక స్కీం వర్కర్లపై యధావిధిగా రాజకీయ వేధింపులు షురూ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజక వర్గంలోని కొన్నిచోట్ల కూటమి నేతలు నేరుగా స్కీం వర్కర్ల ఇళ్లకు వెళ్లి మర్యాదపూర్వకంగా రాజీనామాలు చేయాలని... లేకుంటే తగిన పర్యావసనాలు చవిచూడాల్సి వస్తుందంటూ బెదిరించి వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో అలా.. అధికారంలో ఇలా స్కీం వర్కర్లతో వ్యవహరిం చడం సహేతుకం కాదన్నారు. ఇకనైనా స్కీమ్ వర్కర్లపై అధికార పార్టీ రాజకీయ ఒత్తిళ్లు మానుకోవాలన్నారు. లేకుంటే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తా మని హెచ్చరించారు. ఈ సమావేశంలో అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, ఏఐటీయూసీ శ్రీకాళహస్తి డివిజన్ కార్యదర్శి వైఎస్ మణి, ఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకులు జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

పార్కింగ్ కేంద్రంగా పూసలవీధి కోనేరు

---- ఇబ్బందులు పడుతున్న భక్తులు ----

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా పూసలవీధిలో ఉన్న కోనేరును కొందరు పార్కింగ్ కేంద్రంగా మార్చేశారు. కోనేరు ప్రధాన గేట్లకు అడ్డంగా ద్విచక్ర వాహనాలు రోజుల తరబడి నిలబడం వలన భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో ప్రస్తుతం ధర్మరాజస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం అగ్నిగుండ మహోత్సవం జరగనుంది. అగ్నిగుండం రోజున కంకణం కట్టుకున్న భక్తులు పూసలవీధి కోనేరులో స్నానం ఆచరిస్తుంటారు. ఇలాంటి సమయంలో కోనేటి దారికి అడ్డంగా పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాలు నిలపడం వలన భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ముక్కంటి ఆలయ అధికారులు ఇకనైనా స్పందించి పూసలవీధి కోనేరు చుట్టూ పార్క్ చేసిన వాహనాలను తొలగించాల్సి ఉంది.

నేడు మండల సమావేశం

విశాలాంధ్ర -బాలాయపల్లి : మండల సాధారణ సర్వసభ్య సమావేశం శనివారం స్థానిక స్త్రీ శక్తి కార్యాలయ సమావేశ భవనం లో జరుగు తుందని ఎంపీడీఓ అరుణ తెలిపారు. ఈ సమావేశానికి అన్నీ శాఖల అధికారులు, సర్పంచ్, ఎంపీటీసీలు పాల్గొనాలన్నారు.

మంత్రికి ముక్కంటి ప్రసాదాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రాం నారాయణరెడ్డికి శ్రీకాళహస్తికి చెందిన ఆర్య వైశ్య సంఘం నేత అయితా మురళి శుక్రవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అయితా మురళి నెల్లూరు నగరంలో మంత్రి ఆనం రాం నారాయణరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ముక్కంటి శేషవస్త్రంతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఐదు ఆధార్ కేంద్రాలు ఏర్పాటు

విశాలాంధ్ర- తొట్టంబేడు: తొట్టంబేడు మండల పరిధిలో నూతనంగా ఐదు ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్ తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మండల పరిధిలోని బసవయ్యపాళెం, పెద్ద కన్నలి, పొయ్య, ఇలగనూరు, రౌతు సురమాల సచివాలయాల్లో ఆదార్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడ ఈనెల 23 నుంచి 27వ తేదీ వరకు ఆధార్ సేవలు అందిస్తారన్నారు. ఈ ఆధార్ కేంద్రాల్లో బయోమెట్రిక్ అప్డేట్, డాక్యుమెంట్ అప్లోడ్, నూతన ఆధార్ ఎన్ రోల్ మెంటు చేసుకోవచ్చన్నారు. నూతన ఎన్ రోల్ మెంటు 0-5 మధ్య వయసు కలిగిన పిల్లలు... ఐదేళ్లు పైన ఉన్నవారు బయోమెట్రిక్ అప్డేట్, డాక్యుమెంట్ అప్లోడు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ అవకాశం మండలప్రజలువినియోగించుకోవాలని ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్ కోరారు.

వైభవంగా అర్జున తపస్సు

వందలాదిగా తరలి వచ్చిన భక్తులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధమైన ద్రౌపదీ సమేత ధర్మరాజులస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అర్జున తపస్సు వైభవంగా జరిగింది. అర్జునుడు ఘోర తపస్సు చేసి, శివునితో పోరి, తర్వాత తప్పు తెలుసుకుని ముక్కంటినుంచి పాశ పతాస్త్రాన్ని పొందడమనే ఘట్టం మహాభారతంలో ప్రాచుర్యం పొందింది. అర్జున, శివ పాత్రధారులు పద్యాలు ఆలపిస్తూ పోరుకు దిగారు. అనంతరం ఆలయం ఎదుట ఏర్పాటు చేసిన తపస్మాన్ను మెట్టుమెట్టుకు పద్యాలు పాడుతూ అర్జున పాత్రధారి అధిరోహించారు. ఈ ఉత్సవాన్ని చూడడానికి ఆలయ పరిసరాల్లో భక్తజనం పోటెత్తింది. అర్జునుడు మంత్రించి తపాస్మన్ నుంచి వెదజల్లే నిమ్మకాయల కోసం భక్తులు పోటీలు పడ్డారు. ఈ నిమ్మకాయలను తింటే సంతానం లేనివారికి సంతానం కలుగుతుందనే నమ్మకం భక్తుల్లో ఉంది. అందుకోసమే ఈ నిమ్మకాయల కోసం ఏడాదంతా ఎదురుచూసి అర్జున తపస్సు రోజున చల్లే వాటి కోసం పోటీలు పడుతారు. అంతకు ముందు అర్జునుడి ఉత్సవమూర్తిని ఆలయం నుంచి విశేష అలంకారంలో చప్పరంపై అధిరోహించి ఊరేగింపుగా తపస్మాన్ వద్దకు తీసుకొచ్చి కొలువుదీర్చాడు. ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి కర్పూర హారతులు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎన్ వీఎస్ ఎన్ మూర్తి, ఆలయ అధికారులు, పలువురు ప్రముఖులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆగిపోయిన రైల్వే అండర్ బ్రిడ్జిని పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర-తడ: మండల పరిధిలోని పెరియవట్టు గ్రామ సచివాలయం సమీపంలో ఏర్పాటు చేస్తున్న రైల్వే గేట్ అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు ఆగిపోవడంతో శుక్రవారం స్థానిక అధికారులు రైల్వే అధికారులతో పరిశీలించారు. పెరియవట్టు రైల్వే గేటు వద్ద వాహనాలు ,గ్రామ ప్రజలు రాకపోకలకు రైల్వే అధికారులు అండర్ బ్రిడ్జిని ఏర్పాటు చేస్తున్నారు కానీ పనులు మొదలుపెట్టిన కాంట్రాక్టర్ గుంటలు త్రవ్వి పనులు ఆపివేయడంతో గత కొన్ని రోజులు గా కురుస్తున్న వర్షాలకు అండర్ బ్రిడ్జి కోసం త్రవ్విన గుంట లో నీరు చేరి సమీపంలోని గ్రామ రాకపోకలకు, అండర్ బ్రిడ్జి ప్రక్కనే గల సచివాలయ భవనానికి ప్రమాదం ఉన్నట్లు గుర్తించిన స్థానిక ప్రజలు స్థానిక ఎంపీడీఓకు తెలపడంతో స్థానిక అధికారులు రైల్వే అధికారులకు సమాచారం ఇవ్వడంతో శుక్రవారం రైల్వే డిపార్ట్మెంట్ డిఆర్ఎం మరియు సైట్ ఇంజినీర్ల తోపాటు స్థానిక ఎంపీడీవో ఎన్ విజయకుమార్ డిప్యూటీ తహసిల్దార్ శరత్, ఏఈపిఆర్ వెంకటేశ్వర్లు అండర్ బ్రిడ్జి నిర్మించే ప్రదేశాన్ని పరిశీలించి రైల్వే కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేశారు త్వరగా రైల్వే అండర్ బ్రిడ్జి పనులు పూర్తిచేసి సమీప గ్రామ ప్రజల రాకపోకల ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పెరియవట్టు సర్పంచ్ చిన్నప్పశెట్టి, గ్రామ పెద్ద శెట్టి గోవింద శెట్టి, పంచాయతీ కార్యదర్శి వరుణ్ మరియు ఇతర అధికారులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

నీటితొట్టెలు కడిగి పొడిగా ఉంచడం వల్ల దోమలు వ్యాప్తి చెందవు

విశాలాంధ్ర-సత్యవేడు: ప్రతి శుక్రవారం నీటి తొట్టెలు, ట్యాంకులు కడిగి పొడిగా ఉంచడం వల్ల దోమలు వ్యాప్తి చెందవని సత్యవేడు మండలం దాసుకుప్పం పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ గుణశేఖర్ చెప్పారు. డెంగ్యూ వ్యతిరేక మాస ఉత్సవాలు భాగంగా శుక్రవారం దాసుకుప్పం సచివాలయ పరిధిలోని ప్రాంతాల్లో సబ్ యూనిట్ అధికారి శివసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ గుణశేఖర్ మాట్లాడుతూ వారంలో ఒకరోజు శుక్రవారం ప్రతి ఇంట్లో నిల్వ ఉంచిన నీటి తొట్టెలు,వివిధ పాత్రలోని నీటిని పారబోయడంతోపాటు శుభ్రం చేసి ఎండబెట్టుకోవాలి అన్నారు. దీంతోపాటు నీళ్ల ట్యాంకులను శుభ్రం చేసి ఎండ పెట్టాలన్నారు. తద్వారా రెండవ దశలోని దోమలను చంపి వేయవచ్చునన్నారు. దీనివల్ల దోమలు వ్యాప్తి చెందకపోవడంతో పాటు మలేరియా,డెంగ్యూ, బోదకాలు,మెదడు వాపు,చికెన్ గున్యా వంటి వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చును అన్నారు. తదనంతరం డెంగ్యూ వ్యాధి నివారణపై గ్రామంలో వైద్యులు ఆరోగ్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇండ్ల వద్దకు వెళ్లి వివిధ పాత్రల్లో నిల్వ ఉంచిన నీటిని పారబోసి ఎండబెట్టారు. ట్యాంకులను శుభ్రం చేయించడంతోపాటు క్లోరినేషన్ చేయించారు. ఈ కార్యక్రమంలో దాసుకుప్పం పిహెచ్సి ఎంపిహెచ్ఓ సుబ్రహ్మణ్యం, సూపర్వైజర్ నాగజ్యోతి, పవన్,ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మిట్టపాలెం సచివాలయంలో చోరీ

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మండలం మిట్టపాలెం సచివాలయంలో గురువారం రాత్రి చోరీ జరిగింది. గురువారం విధులు ముగించుకుని సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు సచివాలయానికి తాళం వేసి వెళ్లిన కార్యదర్శి నాగమణి శుక్రవారం ఉదయం యధావిధిగా విధులకు హాజరై కార్యాలయాన్ని తెరిచి చూడగా సచివాలయంలో ఉండిన సుమారు 40 లక్షల రూపాయలు విలువ చేసే రెండు ప్రింటర్లు కనిపించలేదు. ఎవరో గుర్తు తెలియని దొంగలు కిటికీ అద్దాలను పగలగొట్టి సచివాలం లోపలికి ప్రవేశించి రెండు ప్రింటర్లను దొంగిలించుకుని వెళ్లినట్లు కార్యదర్శి గుర్తించారు. కార్యదర్శి నాగమణి ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలం పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పులివర్తి వారి పల్లెలో ఎమ్మెల్యేకు ఆత్మీయ సన్మానం

విశాలాంధ్ర-పాకాల: చంద్రగిరి శాసన సభ్యులు పులివర్తి నానికి ఆయన స్వగ్రామం పులివర్తి వారి పల్లెలో గ్రామస్తులు శుక్రవారం ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం మొట్టమొదటిసారిగా స్వగ్రామం పులివర్తి వారి పల్లికి చేరుకున్న పులివర్తి నాని కుటుంబ సభ్యులకు గ్రామస్తులు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పులివర్తి నాని ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరించారు. ఆయన కుటుంబ సభ్యుల తో కలిసి గ్రామదేవతలకు పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆత్మీయ సభలో గ్రామస్తులు ఎమ్మెల్యే దంపతులతో పాటు కుమారుడు వినీల్, కోడలు త్రిష్యలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తన పేరు తరతరాలు గుర్తుండిపోయేలా తన సొంత గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. తాను తలపెట్టబోయే అభివృద్ధి పనుల గురించి వివరించి ఇందుకోసం అందరూ సహకరించాలని కోరారు. ఆయన సతీమణి పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ అసంఖ్యాకమైన నియోజకవర్గ సమస్యలను వెలుగులోకి తెచ్చి వాటి పరిష్కారం కోసం ఎంతో పోరాడానని, దీనితోపాటు దొంగ ఓటర్ల చేర్పులపై గత ప్రభుత్వంతో యుద్ధమే చేయాల్సి వచ్చిందని తాను చేస్తున్న పోరాటంలో న్యాయం ఉందని ప్రజలు గ్రహించారు గనుకనే ఎన్నికలలో ఇంతటి విజయం సాధ్యమైందన్నారు. తన పోరాటంలో తనకు సహకరించి తనతో పాటు నడిచిన ప్రతి ఒక్కరికి శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానన్నారు. ఎన్నికల అనంతరం తన భర్తపై జరిగింది దాడి కాదని ఇది ముమ్మాటికి హత్యాయత్నమే అన్నారు. హత్యాయత్నానికి పాల్పడిన ముద్దాయిలకు న్యాయ పరంగా శిక్ష పడే వరకు పోరాడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తుల తో పాటు టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత

చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్

విశాలాంధ్ర-చిత్తూరు: విద్యారంగానికి తెలుగుదేశం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. గురువారం నగరంలోని గాంధ్లపల్లి మున్సిపల్ హైస్కూల్లో విద్యార్థులకు కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య జీవితాలను మార్చేస్తుందని కావున ప్రతి ఒక్కరూ విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలన్నారు. ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం విద్యారంగంలో వినూత్న మార్పులను తీసుకురానున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ అందించే సహాయ సహకారాలను అందిపుచ్చుకొని తమ జీవితాలకు చక్కని బాట వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద మాజీ మేయర్ హేమలత పలువురు అధికార అనధికార ప్రముఖులు పాల్గొన్నారు.

అత్యాచారం కేసులో నిందితుడు అరెస్ట్

విశాలాంధ్ర-గూడూరు: విద్యార్థిని అత్యాచారం కేసులో నిందితున్ని అరెస్ట్ చేసిన సంఘటన చోటుచేసుకుంది. శుక్రవారం గూడూరు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో డిఎస్పీ సూర్య నారాయణ రెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు డిఎస్పీ సూర్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ గూడూరు రెండో పట్టణానికి చెందిన బాధితురాలు ఓ ప్రైవేట్ కలశాల లోఇంటర్ మీడియాట్ చదువుతుందన్నారు. ఒకటో పట్టణానికి చెందిన రౌడీ షీటర్ మహేష్ బుదవారం బాధితురాలిని కత్తితో బెదిరించి ఆటోలో తీసుకు వెళ్లి గాంధీనగర్ ప్రాంతంలోని నిర్జీవ ప్రాంతంలో అత్యాచారం చేయడం జరిగిందన్నారు. బాధితురాలు, కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. శుక్రవారం గూడూరు పట్టణ పరిధిలోని తాళమ్మ గుడి సమీపంలో నిందితున్ని అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ కేసును త్వరిత గతిన ఛేదించిన పోలీస్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ సీఐ పాపారావు, ఎస్ఐ శ్రీహరి బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డీలర్లు అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు

తహసిల్దార్ రామాంజనేయులు

విశాలాంధ్ర-సత్యవేడు: బియ్యం పంపిణీలో రేషన్ డీలర్లు అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని తహసిల్దార్ రామాంజనేయులు హెచ్చరించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రేషన్ డీలర్లు బియ్యం పంపిణీ చేయాల్సిందేనని తెలిపారు. ఉదయం 8 గంటల లోపలే షాపులను తెరిచి ఎండియులకు బియ్యం సరఫరా చేయాలని సూచించారు. ప్రతినెల 1వ తేదీ నుండి 17వ తేదీ వరకు బియ్యంను పంపిణీ చేయాలన్నారు. 18వ తేదీ సాయంత్రానికల్లా మిగిలిన బియ్యం స్టాక్ నివేదికను కార్యాలయానికి సమర్పించాలని తెలిపారు. బియ్యం పంపిణీకి సంబంధించి ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సరిహద్దు గ్రామాల్లో తక్కువ శాతం బియ్యం పంపిణీ ప్రతినెల నమోదవుతుంది పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్కువ శాతం బియ్యం పంపిణీ అవుతున్న గ్రామాల్లో వాస్తవ పరిస్థితులపై నివేదిక ఇవ్వాలని డీలర్లను కోరారు. శాశ్వతంగా గ్రామాలను వదిలి వెళ్లిన కుటుంబాలను,మృతిచెందిన వారిని గుర్తించి వారి రేషన్ కార్డులను తొలగించాలని తెలిపారు. ఈ సందర్భంగా పలు రేషన్ డీలర్లు తమ సమస్యలను తాసిల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో డిటి రవిచంద్రబాబు, వీఆర్వోలు పాల్గొన్నారు.

చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గాన్ని పరిశ్రమల హబ్‌గా తీర్చిదిద్దుతా..

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గాన్ని పరిశ్రమల హబ్‌గా తీర్చిదిద్దుతానని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. తన పార్లమెంటు నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ లను ఏర్పాటు చేసే అంశాలను, దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ అధికారులతో సమీక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్న,మధ్య., పెద్ద తరహా పరిశ్రమలను నెలకొల్పేందుకు కావలసిన మార్గాలను అన్వేషిస్తున్నామని.దీనికి సంబంధించిన విధివిధానాలను తెలుసు కునే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారం సందర్భంగా తాను చిత్తూరు పార్లమెంటులోని ఏడు నియోజకవర్గాలలో నిరుద్యోగ సమస్యను గుర్తించాలని ఆ సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర - రామకుప్పం : మండల కేంద్రమైన రామకుప్పం మేజర్ గ్రామ పంచాయతీ లో ఉన్న ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు అదేవిధంగా మండల పరిధిలోని బైపరెడ్ల పల్లి పంచాయతీ కి చెందిన ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి తదితరులు శుక్రవారం పాఠ్యపుస్తకాలు బ్యాగులు నోటుపుస్తకాలు పెన్నులు తదితర విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యార్థులు చదువులో రాణించాలనే ఉద్దేశంతో వారికి సహాయ సహకారాలు అందించేందుకు ముందుటారని, విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆంజనేయరెడ్డి, సీతాపతి, మునస్వామి, రామకృష్ణప్ప, చలపతి, చిన్నికృష్ణ, విజయ్ కుమార్‌రెడ్డి, మరియు మండల మైనారిటీ నాయకులు సలాం సాబ్, నియాజ్ అహ్మద్, మహ్మద్ రఫీ, హనీఫ్ సాబ్, ఆదిల్ బాషా, మెకానిక్ చాంద్ బాషా, మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు పెంచేందుకు స్థల పరిశీలన

విశాలాంధ్ర - తడ: మండల పరిధిలోని తడ కండ్రిగ గ్రామం లో మొక్కలు పెంపకం కోసం శుక్రవారం స్థానిక రెవిన్యూ మరియు వైల్డ్ లైఫ్, ఫారెస్ట్ అధికారులు స్తల పరిశీలన చేశారు. టైమ్స్ నౌ వార్తా పత్రిక యాజమాన్యం పులికాట్ సరస్సు సమీపం లో మొక్కలు నాటి వాటిని పరిరక్షించేందుకు స్థలం కావాలని జిల్లా కలెక్టరును అభ్యర్థించడంతో కలెక్టర్ ఆదేశాలతో శుక్రవారం తడ కండ్రిగ గ్రామంలోని సర్వేనెంబర్ 213లో పులికాట్ సరస్సు సమీపంలో గల ఖాళీ ప్రదేశాన్ని స్థానిక తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, టైమ్స్ నౌ వార్తాపత్రిక సిబ్బంది సందీప్ వైల్డ్ లైఫ్ అధికారులు ఫారెస్ట్ అధికారులు ఖాళీ ప్రదేశాలను పరిశీలించారు. ప్రభుత్వం అందించే ఖాళీ ప్రదేశంలో మొక్కలు నాటి వాటిని పరిరక్షించి వాటి ద్వారా వచ్చే ఆదాయం పంచాయతీ లబ్ధి పొందవచ్చని తాసిల్దార్ తెలిపారు. ఈ పరిశీలించిన స్థలం వివరాలను కలెక్టర్ కార్యాలయానికి నివేదిక పంపనున్నట్లు తహసిల్దార్ పేర్కొన్నారు.

డాక్టర్ సుందర్ కుమార్‌కు ఘన వీడ్కోలు

విశాలాంధ్ర- గూడూరు : గూడూరు రైల్వే హాస్పిటల్ లో డాక్టర్ గా విధులు నిర్వహిస్తు తిరుపతి రైల్వే హాస్పిటల్ కు బదిలీపై వెళ్లిన సీనియర్ డివిజనల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుందర్ కుమార్‌కి రైల్వే సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పలువురు ఆయన సేవలను కొనియాడారు. అదేవిధంగా గూడూరు రైల్వే హాస్పిటల్ నూతన వైద్యాధికారిగా డాక్టర్ మేఘనకి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ రైల్వే సూపరిండెంట్ పల్లం వెంకటేశ్వరరావు, చీఫ్ బుకింగ్ సూపర్వైజర్ ఆరేటి వెంకటేశ్వరరావు, మాజీ డిఆర్‌యుసిసి మెంబెర్ మయూరి శ్యామ్ యాదవ్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కే.బీ.ఎన్. రాజేంద్రప్రసాద్, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ రవికుమార్, నాగరాజ, పెంచలయ్య, రైల్వే ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రజలతో మమేకమవుదాం.. పేదలకు సేవ చేద్దాం

- ద్వితీయ శ్రేణి నాయకత్వానికే పదవుల్లో ప్రాధాన్యం.. దళితుల అభ్యున్నతికే అగ్రతాంబూలం
- ప్రారంభోత్సవాల కార్యక్రమాలలో గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్

విశాలాంధ్ర-తిరుపతి: పేదలకు సేవే లక్ష్యంగా, ప్రజలతో మమేకమై, నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజా క్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా రంజక పాలన కొనసాగుతుందని అందుకు అందరూ కంకణబద్ధులై సేవ చేద్దామని గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం తెదేపా చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు అధ్యక్షతన మండలంలోని ఈశ్వరవాక, అరవ పాలెం లలో నూతనంగా నిర్మించిన పలు అభివృద్ధి పనులకు ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రారంభోత్సవాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వితీయ శ్రేణి నాయకత్వానికే పదవుల్లో ప్రాధాన్యం, దళితుల అభ్యున్నతికి అగ్రస్థానం ఉంటుందని స్పష్టం చేశారు. ఐదేళ్ల వైకాపా అవినీతి, రాక్షస పాలనలో దళితులు దగాపడ్డారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల నిధులను పక్కదారి పట్టించి, వ్యవస్థలను నిర్వీర్యం చేశారన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి మరిచి, ఎస్సీలపై నిర్బంధాలు కొనసాగించారన్నారు. వైకాపా ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడిన ప్రజానీకానికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపిన ఆయన గత పాలకుల పాపంతో రాష్ట్రం అప్పులు కుప్పగా మారి అభివృద్ధికి శాపంగా మారిందన్నారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని, ఇచ్చిన మాటకు కట్టుబడి 3వేల పింఛన్ ను 4వేలకు పెంచి మొదటి నెల పెంచిన వెయ్యిని కలిపి 7వేలు పంపిణీ చేశామన్నారు.అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని త్వరలో పేదోడి కడుపు నింపే అన్న క్యాంటీన్లు, మహిళలకు ఉచిత బస్సు రవాణాతో పాటు సూపర్ సిక్స్ పథకాల అమలు చేస్తామన్నారు. ఇసుక, మట్టి, గ్రావెల్, తెల్లరాయి, మైకా, సిలికా వంటి సంపదను ఐదేళ్లలో వైకాపా నాయకులు అడ్డంగా దొరికినంత దోచేశారని విమర్శించారు. అంతకు ముందు ఈశ్వరవాక, అరవపాలెంలలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాలు, రైతు సేవా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను ప్రారంభించి, బయ్యవారికండ్రిగ వద్ద 5 కోట్ల 35 లక్షల అంచనాలతో నిర్మించనున్న తారురోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. గెలిచిన తరువాత రెండవసారి చిట్టమూరు పర్యటనకు విచ్చేసిన ఆయనకు స్థానిక నాయకులు పూల వర్షంతో స్వాగతం పలికి, గజమాలలతో సత్కరించి, పూల మాలలు శాలువా లతో సన్మానించి, ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ సభ్యురాలు దువ్వూరు భారతమ్మ, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కామిరెడ్డి సునీల్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు రైతు అధికార ప్రతినిధి మారంరెడ్డి జనార్దన్ రెడ్డి, తెదేపా బీసీ సెల్ గూడూరు నియోజకవర్గ కార్యదర్శి గుండుబోయిన కస్తూరయ్య యాదవ్, తిరుపతి పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షులు, అరవపాలెం సర్పంచ్ నల్లారెడ్డి రాజేష్ రెడ్డి, గూడూరు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ బసివిరెడ్డి కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు వెదనపర్తి రాజగోపాల్ రెడ్డి, కోటి సుబ్రహ్మణ్యం, కాపులూరు చెంచు రామయ్య ఆచారి, బత్తల బలరామయ్య, రామిశెట్టి పవన్, తహసిల్దార్ శ్రీనివాస్ శర్మ, ఎంపీడీవో నాగరాజు, ఎస్ఐ చిన్న బల రామయ్య, ఏపీఎం ఉమాదేవి అన్ని శాఖల అధికారులు, సర్పంచులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

దాడి కేసులో నిందితుడి అరెస్ట్

విశాలాంధ్ర-గూడూరు: కానిస్టేబుల్ పై జరిగిన దాడి కేసులో నిందితున్ని అరెస్ట్ చేసిన సంఘటన చోటుచేసుకుంది. శుక్రవారం గూడూరు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో డీఎస్పీ సూర్య నారాయణ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ సూర్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న స్వామి దాస్, తన విధుల నిమిత్తం గూడూరు సాధు పేట లోని టీ దుకాణానికి తన సహచర కానిస్టేబుల్‌తో కలిసి టీ తాగేందుకు వెళ్ళాడుఅన్నారు. వెనక భాగం నుండి పశ్చిమ బెంగాల్ కి చెందిన లల్తు కలిండిఅనే యువకుడు కర్ర తో దాడి చేయడం జరిగిందన్నారు. అక్కడ ఉన్న స్థానికులు వెంటనే స్పందించి పట్టుకున్నారు అన్నారు.అనంతరం అతని పై కేసు నమోదు చేశామన్నారు. పోలీస్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఒకటవ పట్టణ సీఐ పాపా రావు ఎస్ఐ శ్రీహరి బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధిగ్రస్తులను గుర్తించండి

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలో ఇంటింటికి వెళ్లి సర్వే జరిపి కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించాలని జిల్లా మెడికల్ అధికారి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పాకాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాకాల, దామలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల పరిధిలోని ఏఎన్ఎం, ఆశా వర్కర్లకు కుష్టి వ్యాధి నివారణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైద్యాధికారి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది ప్రతి ఒక్కరూ ఆరోగ్య సమాజమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కుష్టి వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఇందుకోసం ఇంటింటి సర్వే నిర్వహించి కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలియజేయాలన్నారు. అలా చేయడం వలన ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి వారికి మంచి వైద్య సదుపాయాలు కల్పించడానికి వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ రమణ, పాకాల, దామలచెరువు మెడికల్ అధికారులు డాక్టర్ మురళీకృష్ణ ,డాక్టర్ రవికుమార్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అమ్మణ్ణికి మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

విశాలాంధ్రు- సూళ్లూరుపేట : సూళ్లూరుపేట లో వెలసి ఉన్న ఆంధ్ర, తమిళుల ఆరాధ్య దైవమైన శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారిని శుక్రవారం సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు, ఎన్నికలకు ముందు అమ్మణ్ణి దగ్గర తన విజయం కోసం మొక్కుకోవడం జరిగింది, ఎమ్మెల్యేగా విజయం సాధించడం తో కుటుంబ సభ్యులతో ఆలయానికి వచ్చి మొక్కును తీర్చుకున్నారు,ఆలయం వద్ద ఎమ్మెల్యే కి ఆలయం కార్య నిర్వహణ అధికారి మరియు సహకాయ కమిషనర్ డబ్బుగుంట వెంకటేశ్వర్లు స్వాగతం పలికారు, అనంతరం ఆలయం చుట్టూ ప్రదక్షణ చేసి పరివార దేవతలను దర్శించుకొని అమ్మణ్ణికి పూజలు చేశారు,ఈ సందర్భముగా సహాయక కమిషనర్ డబ్బుగుంట వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే కి ఆలయ మర్యాదలు అందించి వేదపండితుల చేత ఆశీర్వాదాలు అందజేశారు, ఎమ్మెల్యే తో పాటు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆకుతోట రమేష్, తిరుపతి జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చిట్టేటి పెరుమాళ్ళు ,ప్రధాన కార్యదర్శి కిషోర్, టిడిపి అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, బట్ట సుబ్రహ్మణ్యం, ఏమన బోయిన చెంగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కుప్పంలో నారా భువనేశ్వరి పర్యటన ఖరారు

విశాలాంధ్ర-కుప్పం: నారా భువనేశ్వరి కుప్పం పర్యటన తేదీలు ఖరారు ఖరారు అయినట్టు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. కుప్పం లో ఈ నెల 23, 24, 25, 26 తేదీలలో నాలుగు రోజులు సీఎం చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి పర్యటించనున్నార న్నారు. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఓపెనింగ్ చేయనున్నారని, పలు గ్రామాల్లో మహిళలతో ముఖాముఖి కార్యక్రమాలలో పాల్గొనున్నట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు మునుపు హామీఇచ్చిన విధంగా అత్యధిక మెజారిటీ వచ్చిన గ్రామాలను దత్తత తీసుకుంటామని చెప్పారని, రెండు గ్రామాల్లో మా తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజారిటీ వచ్చిందని, అత్యధిక మెజారిటీ వచ్చిన కంచి బంధర్లపల్లి, ఫైపాళ్యం గ్రామాలను నారా భువనేశ్వరి దత్తత తీసుకోబోతున్నారన్నారు. అదే విధంగా నియోజకవర్గం లో ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి నెలా కుప్పంలో నారా భువనేశ్వరి పర్యటించనున్నట్లు పత్రికావిలేకరుల సమక్షంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమం లో చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, తెదేపా నేతలు పి ఎస్ మునిరత్నం, రాజకుమార్, ప్రతాప్, శాంతరామ్, ఆర్ముగం, మని తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ వ్యాధిపై అవగాహన

విశాలాంధ్ర-చిన్నగొట్టిగల్లు: చిన్న గొట్టిగల్లు మండలం చిట్టే చర్ల పంచాయితీలోని చిట్టేచెర్ల సచివాలయ కార్యాలయం నందు ఎమ్మెల్యే పులివర్తి నాని అన్న సూచనల మేరకు తిరుపతి వారి ఆధ్వర్యంలో అంకాలజీ (క్యాన్సర్) వ్యాధిపై ఉచిత అవగాహన, పరీక్షలు మరియు సలహాలు, సూచనలు, ఈరోజు నిర్వహించడం జరిగింది. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చిన్నగొట్టిగల్లు మండల తెలుగుదేశం బిజెపి మరియు జనసేన పార్టీ నాయకులు మరియు తెలుగుదేశం మండల అధ్యక్షులు బెల్లంకొండ మురళి పాల్గొని జయప్రదం చేశారు.

సొంత ఖర్చులతో చేతి బోర్లు రిపేరు

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ : పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రజా అవసరాల నిమిత్తం ప్రజలునగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అన్న ఆదేశాలతో పదో వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డి.జి. ధనపాల్ చొరవ తీసుకుని, ఆయన తన సొంత నిధులతో 10వ వార్డు గోవిందపాలెం నందు రెండు చేతి బోర్లు రిపేర్ చేయించడం జరిగినది. దీంతో గ్రామస్థులకు నీటి విషయంలో మేలు జరిగిందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసారు. ఇందుకు సహకరించిన గోవిందపాలెం గ్రామ ప్రజలకు, పుత్తూరు మున్సిపాలిటీ అధికారులకు, కార్మికులకు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఆయన హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తేదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు

టిడిపి నాయకుడు నాగభూషణంకి పరామర్శ

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ : ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన పుత్తూరు రూరల్ మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు పాలా నాగభూషణంను శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదానికి గురైన నాయకుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ తాను అండగా ఉంటానని, ఏ సమస్య వచ్చినా పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు బాబు రాయల్, పరంధాం, కుమార్ రెడ్డి,సారధి తదితరులు పాల్గొన్నారు.

అత్యాచారం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : అత్యాచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ ఎఫ్) ఆధ్వర్యంలో శ్రీకాళహస్తిలోని బీసీ హాస్టల్ నందు కొవ్వొత్తుల నిరసన తెలిపారు. నియోజకవర్గ కార్యదర్శి కోగిలి ముని చందు మాట్లాడుతూ చిన్నారులపై లైంగిక దాడులు ఆగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నంద్యాల, విజయనగరం ఘటనలు మరవకముందే 8 ఏళ్ల బాలికను ఓ మానవమృగం పొట్టన పెట్టుకుందన్నారు. ఇటువంటి సంఘటన మరొకటి జరగకముందే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చట్టాన్ని రూపొందించి నిందితులను కఠినంగా, బహిర్గతంగా శిక్షిస్తే తప్ప ఇటువంటి అల్లర్లు జరగకుండా ఉండే అవకాశం ఉండదు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు అభి, నాయకులు శివ, కిరణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్.నాగరాజు

విశాలాంధ్ర-చిత్తూరు : చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య కార్మికుల సమస్య లను వెంటనే పరిష్కరించాలని కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నాగరాజు డిమాండ్ చేశారు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం స్థానిక నాగయ్య కళా క్షేత్రం ఆవరణంలో జరిగింది. సమావేశం లో యూనియన్ ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ నాగరాజు మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న పెండింగ్ ఒక నెల హెల్త్ అలవెన్స్, సంక్రాంతి కానుక 1000 రూపాయలు, మూడు, నాలుగు సంవత్సరాల యూనిఫారం, చెప్పులు, సోపు, నూనె, మాస్క్, బ్లౌజ్, ఆప్రాన్, వర్షాకాలంలో రైన్ కోట్స్ ఇవ్వాలని, పనిముట్లు కొడవలి, పారకలు, పారకులకు వేదురుకొయ్యలు, పుష్కాట్ కొత్తవిగా తెప్పించాలని మహిళా కార్మికులకు నెలసరి పీరియడ్ సెలవులు మంజూరు చేయాలని, పర్మనెంట్ కార్మికులకు ఇంక్రిమెంట్, డీఏ, సరెండర్ లీవ్, కార్మికులు చనిపోతే మట్టి ఖర్చులు చనిపోయిన కార్మికుని కుటుంబం లో ఉద్యోగం కోసం కల్పించాలని చిత్తూరు విస్తీర్ణం పెరిగినందున అదనపు సిబ్బంది నియమించాలని, మహిళా కార్మికులను కాలువలు దించకూ డదని తదితర 24 డిమాండ్లుతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్, హెల్త్ ఆఫీసర్ అందజేయను న్నట్లు తెలిపారు. కార్మికుల సమస్యల పరి ష్కారం కోసం జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి చర్చించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆగస్టు 7 నుండి దశల వారి పోరాటం తప్పదన్నారు. సమావేశంలో ఏఐటీ యూసీ నాయకులు దాసరి చంద్ర, రమా దేవి, గోపీనాథ్, మణి, సత్యమూర్తి పాల్గొని ప్రసంగించారు. చిత్తూరు మున్సిపల్ ఔట్సో ర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వాసు, జయశంకర్, సురేష్, సుగుణ, వినాయక, రమణి,సుకన్య, ఈశ్వర, చిత్ర, వినోద్, బుల్లెమ్మ, పరదేశి, వెంకట్రావు, రంజిత్, సుభాషిని, కస్తూరి, మునిరత్నం, రవి, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీం పొడిగింపు

విశాలాంధ్ర-తిరుపతి: రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం పథకాన్ని 2024-25 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ 12.07.2024న జీవో యం.యస్ నెం. 82 ను జారీ చేసినట్లు సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. ఈ మేరకు www.cfms.ap.gov.in వెబ్ సైట్ ద్వారా రూ.1250 లు చెల్లించి లబ్ధి పొందగలరని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు ఏదైనా అనుకోని అనారోగ్యం సంభవించిన ప్రతిసారి రూ. 2 లక్షల వరకు విలువ చేసే వైద్యసేవలు అందుతాయని, ఇలా సంవత్సర కాలంలో ఎన్నిసార్లైనా పరిమితులు లేకుండా ఈ సదుపాయాన్ని అందిస్తారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ తరహాలో వైద్య సేవలు పొందవ చ్చున్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ద్వారా పొందే వైద్యసేవల విషయంలో ఎలాంటి ఆదాయ పరిమితులు లేవని, అదే విధంగా నిర్దేశిత చికిత్సలకు సంబంధించి ఉచిత ఓపీ సేవలు పొందవచ్చని ఆయన వివరించారు. అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. www.cfms.ap.gov.in వెబ్ సైట్ ద్వారా ఈ క్రింద తెలిపిన పద్దుకు రూ.1250 లు చెల్లించి 31.03.2025 వరకు లబ్ధి పొందవలసిందిగా తెలపడమైనది. Head of Account: 8342-00-120-01-03-001-001 DDO Code: 2703-0802-003 ప్రీమియం చెల్లించిన జర్నలిస్టులు జత చేయవలసిన కాపీలు: 1.ఒరిజినల్ చలానా 2.అక్రిడిటేషన్ జిరాక్సు 3. హెల్త్ స్కీమ్ దరఖాస్తు 4. కుటుంబ సభ్యుల ఫోటోలు, ఆధార్ కార్డుల కాపీలను జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో పనివేళల్లో అందజేయాల్సిందిగా కోరడమైనది. అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని తెలపడమైనది.

ఆలరించిన అర్జునుని తపస్సు

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరంలో వెలసి ఉన్న శ్రీద్రౌపదీ సమేత ధర్మరాజులస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవంలో భాగంగా శుక్రవారం అర్జునుని తపస్సు భక్తులను ఎంతగానో అలరించింది. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజాకార్యక్రమం నిర్వహించారు, మధ్యాహ్నం 1 గంటకు గాజుల కండిగ గ్రామస్తులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్జున తపస్సు అందరిని ఆకట్టుకొంది, అర్జున వేషధారుడు మెట్టు మెట్టుకు పద్యాలు పాడుతూ తనతో తీసుకెళ్ళిన నిమ్మకాయలు, విభూతి, పుష్పాలను భక్తులపైకి విసురుతూ తపస్సుమాను ఆదిరోహించారు. మహిళలు తడిబట్టలతో తపస్సుమాను చుట్టూ అధిక సంఖ్యలో వరపడ్డారు, నిమ్మకాయలు విభూతి కోసం యువత భక్తులు ఎగబడ్డారు. అర్జున తపస్సుని తిలకించేందుకు చుట్టు ప్రక్కల గ్రామాల నుం డి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. అదే విధం గా ఈశ్వరుని కోసం అర్జు నుడు చేసిన తపస్సు ఘట్టా న్ని కళ్లకు కట్టినట్లుగా భాగ తారిణి రెడ్డెమ్మ గాత్రకచ్చేరి నిర్వహించారు. అంతకు ముందు శివ పార్వతులను నంది వాహనంపై ప్రతిష్టించి గ్రామ వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షుడు పోకల సోమనాథ్, కమిటీ సభ్యులు హరిబాబు, శివప్రకాష్, బాబురెడ్డి, క్రిష్ణయ్యయాదవ్, ఉభయదారులు, భక్తులు పాల్గొన్నారు.

ఇస్రో చైర్మన్
సోమనాథ్‌కు డాక్టరేట్

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ ఇస్రో చైర్మన్ సోమనాథ్ కు చెన్నై ఐఐటి వారు ఆయన చేసిన సేవలకు గుర్తుగా ఈ డాక్టర్ను అందజేశారు. ఇస్రో శాస్త్రవేత్తలు, ఇస్రో చైర్మన్‌కు డాక్టరేట్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని ఇస్రో శాస్త్రవేత్తలు, ఉద్యోగస్తులు ఆయన కు అభినందనలు తెలిపారు.

ట్రాఫిక్, ట్రాన్స్‌పోర్ట్ సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు ట్రాఫిక్ సమస్య కారణంగా ఇటు మండి యజమానులు అటు రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉందని పలమ నేరు మండి యజమానులు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డిని కలిసి విన్నవించారు. పలమనేరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ఆయన్ను కలిసి విన్నవిం చారు. రైతులకు మండి యాజమాన్యం వల్ల నష్టం వాటిల్లుతొందని పలువురు గత కొద్ది రోజులుగా ఆందోళన చేస్తున్నారని అయితే ఎందుకు ప్రధాన కారణం సరైన సమయానికి సరుకును చేర్చలేకపోతుం డడమే అని పేర్కొన్నారు. స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో సుమారు 200లపైగా మండీలు ఉన్నాయని దీంతో భారీ వాహ నాలు వచ్చినప్పుడు విపరీతమైన ట్రాఫిక్ ఏర్పడి సరుకు సరైన సమయానికి ట్రాన్స్‌పోర్ట్ కాకపోవడంతో గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. కాబట్టి వీలైనంత త్వరగా ఈ సమస్యను పరిష్కరించాలని పారాయణ దృష్టికి తీసుకువచ్చారు. దీని పై స్పందించిన ఆయన మాట్లాడుతూ.. రైతులకు మంచి జరిగే కార్యక్రమాలు చేసేందుకు నా వంతు కృషి చేస్తానన్నారు. రైతులను ఆదుకోవాలనే గతంలో పట్టణ సమీపంలో 33 ఎకరాలలో మోడల్ మార్కెట్ కమిటీ ఏర్పాటుకు ఎంతో కృషి చేశానన్నారు. ఈ కార్యక్రమంలో మండి సుధా, రెడ్డప్ప, శంకర, నరేష్, రాజా, బుజ్జి, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

రాహు-కేతు పూజల్లో సుప్రీంకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో నిర్వహించే రాహు-కేతు సర్పదోష నివారణ పూజల్లో శుక్రవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హిమ కోహ్లీ కుటుంబ సభ్యులతో కలసి పాల్గొ న్నారు. ఆలయ అధికారులు ఈమెకు దక్షిణ గోపురం వద్ద ఈమెకు సాంప్రదాయబద్దంగా స్వాగతం పలికారు. జస్టిస్ హిమ కోహ్లీ మొదట ప్రత్యేక రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు చేసుకున్నారు. అనంతరం శ్రీకాళహస్తీశ్వరస్వామి, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని దర్శి ంచుకున్నారు. దర్శనానంతరం గురు దక్షిణా మూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. దేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వ హణాధికారి ఎన్ వీఎస్ఎన్ మూర్తి, శ్రీకాళ హస్తి 12వ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస నాయక్, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ధర్మారావు, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, కృష్ణారెడ్డి, సూపరిటెండెంటు, సీఎస్వో నాగభూషణం యాదవ్, తనిఖీదారు హరిబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో దేవదాయశాఖ కమిషనర్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శుక్రవారం రాష్ట్ర దేవదాయశాఖ కమిషనరు ఎస్.సత్యనారాయణ కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్ వీఎస్ఎన్ మూర్తి ఈయనకు దక్షిణ గోపురం వద్ద సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కృష్ణారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూకరత్నం, సీఎస్వో నాగభూషణం యాదవ్, ఆలయ తనిఖీదారు హరిబాబు యాదవ్, ఈవో సీసీ ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిలువెత్తు సంతకం నిష్క్రమణ

--- అడిగోపుల వెంకటరత్నం అస్తమయం ---

విశాలాంధ్ర- తిరుపతి : తెలుగు సాహిత్యానికి తీరనిలోటు నివాళులు అర్పించిన సాహితీ సంస్థలు కవిరత్నమ్ శ్రీ అడిగోపుల వెంకట రత్నమ్. వృత్తి ఇంజనీర్.. ప్రవృత్తి సాహిత్యం 28 కవితా సంపుటా లతో సాహితీ కృషి తిరుపతి స్థిరని వాసి అడిగోపుల వెంకటరత్నమ్ జననం నెల్లూరు జిల్లాలో, కొడవలూరు మండలం, కొత్త వంగల్లు గ్రామం. ప్రాథమిక విద్య నెల్లూరు జిల్లాలో సాగింది. ఇంజనీరింగ్ విద్య తిరుపతి, మద్రాసులో అభ్యసించారు. గుంటూరు నాగార్జున యూనివర్శిటీలో మొట్టమొదటి ఇంజనీరుగా ఉద్యోగంలో చేరారు. విద్యార్థి సంఘాలు, ఉద్యోగ సంఘాల నాయకుడిగా పేరు తెచ్చుకు న్నారు. అడిగోపుల వెంకటరత్నమ్ 1984 నుండి ఇప్పటివరకు 28 కవితా సంపుటిలు, ఒక కథా సంపుటి ప్రచురించారు. వీరి రచనలు కొన్ని తమిళ, కన్నడ భాషల్లోకి అనువాదమైనాయి. తిరుపతి నుంచీ తానా వరకూ మొత్తం 20 పురస్కారాలు వీరిని వరించాయి. మరెన్నో సత్కారాలూ పొందారు. నాగార్జున, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాల్లో అడిగోపుల రనచలపై పరిశోధనలు జరిగాయి కూడా. తెలుగు సాహిత్యంలో సాహితీ శిఖరాలైన ఆరుద్ర, ఆత్రేయ, సినారె, ఎన్ గోపి, సంజీవ్ దేవ్, రావిశాస్త్రి, రావూరి భరద్వాజ, కొలకలూరి ఇనాక్, కొండవీటి వెంకటకవి, పెద్దిబొట్ల సుబ్బరామయ్యలు - వెంకటరత్నం పుస్తకాలకు ముందు మాట లు రాశారు. అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర నాయకులు సాకం నాగరాజ, ప్రముఖ రచయిత డాక్టర్ మౌని శుక్రవారం ఉదయం స్థానిక ఎన్‌జిఒ కాలానిలోని స్వగృహంలో అడిగోపుల వెంకటరత్నం భౌతిక కాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. వెంకట రత్నం మృతి పట్ల సంతాపం ప్రకటిస్తూ అభ్యుదయ రచయితల సంఘం తిరుపతి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యువశ్రీ మురళి, డాక్టర్ నెమిలేటి కిట్టన్న, తెలుగు భాషోద్యమ సమితి నేతలు తమటం రామచంద్రా రెడ్డి మల్లేశ్వ రరావు, పేరూరు బాల సుబ్రమణ్యం, శ్రీమన్నారాయణ, తిరుపతి జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి మన్నవ గంగాధర ప్రసాద్, తోటవెంకటేశ్వర్లు, అవధాని ఆముదాల మురళి చిత్తూరు జిల్లా రచయితల సమాఖ్య సమన్వయకర్త, రచయిత పలమనేరు బాలాజీ తదితరులు నివాళులు అర్పించారు.

మహిళలపై లైంగిక దాడులు పాల్పడే వారిని

కఠినంగా శిక్షించాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - గూడూరు : మహిళలపై లైంగిక దాడులు చేస్తున్న వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏ.ఐ.ఎస్.ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శశి డిమాండ్ చేశారు గూడూరు పట్టణంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో టవర్ క్లాక్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు చిన్నారులపై అత్యాచారాలు నానాటికీ పెరుగుతున్నాయన్నారు. రెండు రోజుల క్రిందట గూడూరులో రౌడీ షీటర్ ఒక విద్యార్థిని బలవంతంగా ఆటోలో తీసుకువెళ్లి అత్యాచారం చేశాడని తెలిపారు. అదేవిధంగా దొరవారిసత్రంలో చిన్నారిని అత్యాచారం చేసి చంపేశారు అని పేర్కొన్నారు. ఈ సంఘటనలకు పాల్పడి నముద్దాయిలను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు యశ్వంత్ ప్రణయ్ , విక్రమ్ సందీప్ , సతీష్ పాల్గొన్నారు.

శ్రీ పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఇన్‌చార్జ్‌గా ప్రొఫెసర్ ఉమ

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ సోషల్ వర్క్ డిపార్ట్మెంట్ కి చెందిన ఆచార్యులు ప్రొఫెసర్ వి.ఉమ ఈరోజు ఉదయం వైస్ ఛాన్సలర్ చాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. ఆచార్య వి.ఉమ , 1983 లో, విశ్వ విద్యాలయం స్థాపించినపుడు లెక్చరర్‌గా జాయిన్ అయ్యారు. ఈమె టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ నుండి పూర్తి చేసి విదేశాలలో పీహెచ్డీ పూర్తి చేశారు. ముప్పైఐదు సంవత్సరాల పైచిలుకు, బోధన, పరిశోధన అనుభవం కలిగిఉన్నవారు. పలు జాతీయ అంతర్జాతీయ పబ్లికేషన్స్, బుక్స్ ప్రచురించినారు. యూని వర్సిటీ ఆఫ్ ఆంగ్లియ, యుకే నుండి కామన్వెల్త్ అకడెమిక్ స్టాఫ్ స్కాలర్షిప్‌ను, ఏపీ స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డును పొందివున్నారు .భాధ్యతలు స్వీరించినసంధర్భంగా మీడియాతో మాట్లాడుతూ, తనకు ఈ భాధ్యతలు అప్పగించిన, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, ఎడ్యుకేషన్ మినిస్టర్ లోకేష్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఆమ్మాయిల భవిష్యత్తు కోసం స్థాపించిన యూనివర్సిటీ పురోగతికి కృషి చేస్తానని రూసా ద్వారా వచ్చిన నిధుల ద్వారా యూనివర్సిటీని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజనీ, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ బి.గీతావాణి తదితరులు పొల్లన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో

20 నుండి ప్రభుత్వ హాస్టళ్ల సందర్శన

- హాస్టల్ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న మెస్ బిల్లులో కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలి
- శిథిలావస్థకు చేరిన హాస్టళ్లకు నూతన భవనాలను ఏర్పాటు చేయాలి
- హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి
- రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ చిన్నం ప్రీతి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నవీన్ ,ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర- తిరుపతి : రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జులై 20 నుంచి 30 తేదీ వరకు ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడానికి హాస్టల్లో సందర్శనకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ , ప్రకాశం భవనం నందు పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ గురుకుల హాస్టల్ల సమస్యల పరిష్కారం కొరకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జులై 20వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రాష్ట్రంలోని 26 జిల్లాలలో హాస్టల్లో విద్యార్థుల దగ్గర నుండి సమస్యలను సేకరించి వాటి పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్లో మూతపడ్డాయని మూతబడిన హాస్టల్లో వెంటనే తెరవాలని డిమాండ్ చేశారు. చాలా హాస్టల్లో సిద్ధలా వ్యవస్థలోకి చేరాయి వాటి మరమ్మతులు చేయాలని, పూర్తిగా పాడుబడిన హాస్టల్‌లను నూతన భవనాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్నటువంటి విద్యార్థులకు మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ గురుకుల కస్తూర్బా పాఠశాలలో సీట్ల సంఖ్యను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు ట్రంకు పెట్టలు ఇవ్వాలని అదేవిధంగా చాలా హాస్టల్లో విద్యార్థులకు కనీసం స్నానపు గదులుగాని టాయిలెట్స్ కూడా లేకుండా ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంలో నాడు నేడు కింద ప్రభుత్వ హాస్టల్లో ప్రహరీ గోడలు మరమ్మతుల కోసం పనులు ప్రారంభించినప్పటికీ అవి పూర్తి కాకుండా మధ్యలోనే వదిలివేశారని తక్షణమే ఆ పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టల్లో మెస్ చార్జీలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందక ప్రభుత్వ హాస్టల్లో ఉంటున్న వార్డెన్లు చాలా ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందాలంటే మెస్ బిల్లులు మంజూరు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టల్లో సమస్యలపై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 20వ తేదీ నుంచి 30వ తేదీ వరకు సందర్శించి ఆగస్టు 6వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వినయ్ ,ఓం రాజ్, యూనివర్సిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రనాయక్ , నగర్ నాయకులు శివ ,నాయక్ ,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాలో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి సిటి, వడమాలపేట, నగరి, నాగలాపురం, డక్కిలి, ఐరాల, రామచంద్రాపురం, సదుం, యాదమరి, వరదయ్యపాళెం బంగారుపాలెం, రొంపిచెర్ల, పూతలపట్టు, శాంతిపురం, గుడుపల్లె
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 9490952134